Visakha Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 93939 49345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

V A S BHASKAR
+91 9063233197
yas.bhaskar@yahoo.co.in
EPF
ESIC
LABOUR OFFICE
PSARA LICENCES
CLIENT AUDITS
SECURITY SERVICES
PAYROLL

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 266 విశాఖపట్నం, 08 ఆగస్టు 2024 గురువారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## క్యూఆర్ కోడ్‌తో పాస్ పుస్తకాలు

### అక్టోబర్ 1నుంచి కొత్త మద్యం విధానం - ఏపీ క్యాబినెట్ నిర్ణయాలివే



**అమరావతి:** ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశం ముగిసింది. ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు. మంత్రివర్గం సమావేశం ముగిసిన అనంతరం మంత్రి పార్థసారథి మీడియాతో మాట్లాడారు. ఈ సమావేశంలో చర్చించిన అంశాలు, తీసుకున్న నిర్ణయాలను ఆయన వెల్లడించారు. రెవెన్యూ శాఖలో మూడు నెలల పాటు రిజిస్ట్రేషన్లు నిలిపివేస్తామని, క్యూఆర్ కోడ్‌తో కూడిన పాస్‌పుస్తకాలు ఇస్తామని వెల్లడించారు. రాష్ట్రంలో అక్టోబర్ 1 నుంచి నూతన మద్యం విధానం అమలు చేస్తామన్నారు. తక్కువ ధరకే నాణ్యమైన మద్యాన్ని అందిస్తామని తెలిపారు. జగన్ బొమ్మ, పేరు ఉన్న సర్వేరాళ్లను ఏం చేయాలనే అంశంపై చర్చించినట్లు తెలిపారు. దేశంలో ఫెర్టిలిటీ రేటు తగ్గుతోందని.. ఏపీలోనూ సంతానోత్పత్తి రేటు తగ్గుదల అంశంపై చర్చ జరిగిందని పేర్కొన్నారు.

**బొమ్మల పిచ్చితో జగన్ రూ.700 కోట్లు వాడేశారు..**

"స్థానిక ఎన్నికల్లో ఇద్దరు కంటే ఎక్కువ మంది పిల్లలు ఉంటే అనర్హత వేటు నిబంధన ఎత్తివేయాలని మంత్రివర్గం నిర్ణయించింది. ఈ నిబంధన ఎత్తివేసేలా చట్ట సవరణ బిల్లుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. సర్వే రాళ్లపై జగన్ బొమ్మ, పేరు తొలగించాలని పలువురు మంత్రులు సూచించారన్నారు. బొమ్మల పిచ్చితో నాటి సీఎం రూ.700 కోట్లు వాడేశారని మంత్రులు అన్నారని తెలిపారు. మావోయిస్టులపై మరో ఏడాది నిషేధం విధించేలా క్యాబినెట్ తీర్మానం చేసింది. వైకాపా ప్రభుత్వం,

(మిగతా 2లో)

## జగన్ కేసుల విచారణపై

## సుప్రీంకోర్టులో కీలక పరిణామం..!



జగన్ అక్రమాస్తుల కేసులపై ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. ఈ కేసులను తెలంగాణ నుంచి మరో రాష్ట్రానికి బదిలీతో పాటు జగన్ బెయిల్ రద్దు చేసి విచారణ వేగవంతం చేయాలంటూ రఘురామ పిటిషన్ దాఖలు చేసారు. దీనిపై జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వం లోని ధర్మాసనం విచారణ జరిపి సీబీఐపై అసహనం వ్యక్తం చేసింది. తదుపరి విచారణను నవంబర్ నెలకు సుప్రీంకోర్ట్ వాయిదా వేసింది.

**ధర్మాసనం విచారణ**

రఘురామకృష్ణ రాజు గతంలో దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ పిటిషన్‌పై రెండుసార్లు ధర్మాసనం విచారణ జరిపింది. ఉదయం, మధ్యాహ్నం భోజనం విరామ అనంతరం విచారణ జరిపింది. సీబీఐ దాఖలు చేసిన అఫిడవిట్ లోని అంశాలు షాకింగ్‌గా అనిపిస్తున్నాయని జస్టిస్ సంజీవ్ ఖన్నా వ్యాఖ్యానించారు. సీబీఐ దాఖలు చేసిన అఫిడవిట్‌లో చెప్పిన అంశాలు ఆశ్చర్యకరమని అన్నారు. కేసులు ట్రయల్ ప్రారంభం కాకుండా... ఇన్ని కేసులు ఎలా ఫైల్ చేశారని జస్టిస్ సంజీవ్ ఖన్నా ప్రశ్నించారు.

(మిగతా 2లో)

## ఐపిఆర్‌లో పీజీ డిప్లమా కోర్సు ప్రారంభం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్-ఐపిఆర్‌లో పీజీ డిప్లమా కోర్సును ఆంధ్రవిశ్వవిద్యాలయం ప్రారంభించింది. ఏడాది కాల వ్యవధితో నిర్వహించే ఈ కోర్సును హైబ్రిడ్ విధానంలో నిర్వహిస్తారు. ఏయూ ఇంచార్జి వీసీ ఆచార్య జి.శశిభూషణ రావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎన్.కిషోర్ బాబులు వర్చువల్ విధానంలో ఈ కోర్సును ప్రారంభించారు. ఈ కోర్సుకు ఇప్పటికే 54 మంది విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు ఐపిఆర్ చెర్ ప్రొఫెసర్ డాక్టర్ హెచ్.పురుషోత్తం

(మిగతా 2లో)

## వారంలో ఒక్క రోజైనా చేనేత వస్త్రాలు ధరించండి: పవన్ విజ్ఞప్తి




అమరావతి: వారంలో ఒక్కరోజైనా ప్రజలు చేనేత వస్త్రాలు ధరించాలని ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ విజ్ఞప్తి చేశారు. దేశంలో అతిపెద్ద అసంఘటిత ఆర్థిక కార్యకలాపాలు నిర్వహించే రంగాల్లో చేనేత ఒకటి.. ఇదొక కళాత్మకమైన పరిశ్రమ అన్నారు. ఏపీలో ఉప్పాడ, మంగళగిరి, చీరాల, పెడన, పొందూరు, ఎమ్మిగనూరు, వెంకటగిరి... చేనేత వస్త్రాలకు ప్రతీకలుగా ఉన్నాయని తెలిపారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ఆయన చేనేత కార్మికులందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ ఓ ప్రకటన విడుదల చేశారు.

"దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో చేనేత వస్త్రాలు అనే మాట ప్రజల్లో ఒక భావోద్వేగాన్ని నింపింది. అలాంటి చేనేత రంగానికి జీవంపోయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది. రాష్ట్రంలోని ఎన్.డి.ఏ. ప్రభుత్వం కచ్చితంగా చేనేత పరిశ్రమకు, ఈ రంగంపై ఆధారపడ్డ నేతన్నలకు భరోసా ఇస్తుంది. అదే విధంగా ప్రజలు సైతం ఈ రంగానికి ప్రోత్సాహమివ్వాల్సిన అవసరం ఉంది. కొన్నేళ్ల కిందట నేను చేనేత వస్త్రాలకు బ్రాండ్

(మిగతా 2లో)

## రాజ్యసభలో 12 సీట్లకు ఉపఎన్నిక.. షెడ్యూల్ విడుదల

**దిల్లీ:** రాజ్యసభలోని 12 స్థానాల్లో ఉప ఎన్నికలకు షెడ్యూల్ విడుదలయ్యింది. తెలంగాణ సహా తొమ్మిది రాష్ట్రాలకు చెందిన ఈ ఖాళీలకు సంబంధించి సెప్టెంబరు 3న ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది.. అదే రోజు సాయంత్రం ఓట్ల లెక్కింపు ఉండనుంది. సార్వత్రిక ఎన్నికల్లో పలువురు లోక్‌సభ ఎంపీలుగా ఎన్నికవడం, రాజీనామాలతో ఈ ఖాళీలు ఏర్పడ్డాయి. కేంద్ర మంత్రులు పీయూష్ గోయల్, సర్బానంద సోనో వాల్, జ్యోతిరాదిత్య సింధియా...తదితర రాజ్యసభ సభ్యు లు ఇటీవల ఎన్నికల్లో లోక్‌సభకు ఎన్నికయ్యారు. దీంతో రాజ్యసభలో ఖాళీలు ఏర్పడ్డాయి. ఎన్నికలకు సంబంధించి ఆగస్టు 14న నోటిఫికేషన్ విడుదల కానుండగా.. నామినేషన్లకు ఆగస్టు 21 చివరి తేదీ అని ఎన్నికల సంఘం వెల్లడించింది.



## తెలుగు ఎమ్.పి. లకు ఢిల్లీ లో సన్మానం



**న్యూఢిల్లీ, (విశాఖ సమాచారమ్):** దేశ రాజధాని న్యూఢిల్లీలో 1935 లో స్థాపితమైన ఆంధ్ర అసోసియేషన్ బుధవారం తేది. 07.08.2024న తెలుగు రాష్ట్రాల ఎమ్.పి.లను ఘనంగా సన్మానించింది. ప్రఖ్యాత స్వాతంత్ర సమరయోధులు ఎన్.జి.రంగా, కాశీ నాథుని నాగేశ్వరరావు, వి.వి.గిరి వంటి తెలుగు ప్రముఖులు స్థాపించిన ఆంధ్ర అసోసియేషన్ కు తదనంతర కాలంలో ఎర్రం నాయుడు, డాక్టర్ ఎమ్.వి.వి.ఎస్.మూర్తి వంటి వారు ప్రోత్సహించారని నిర్వాహకులు తెలిపారు. న్యూఢిల్లీలోని వివిధ కేంద్ర ప్రభుత్వ సర్వీసులలో పనిచేస్తున్న వారు, విభిన్న రంగాలలోని తెలుగువారు ఒకే వేదికపైకి వచ్చి సహకరించుకోవడం

(మిగతా 2లో)

## కోనసీమ వాసులకు కేంద్రం శుభవార్త

### త్వరలోనే అమలాపురం, రాజోలుకు రైలు కూత

నరసాపురం-మచిలీపట్నం సముద్ర తీరం వెంబడి కొత్త రైల్వే లైన్ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. బ్రిటీష్ హయాం నుంచి ప్రతిపాదనలకే పరిమితమైన ఈ రైల్వే లైన్ సర్వే చేయాలని నిర్ణయించింది. ఇటీవల కేంద్ర బడ్జెట్లో ఈ మేరకు ప్రతిపాదనలు చేసినట్టు రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. ఈ పనులు పూర్తయితే నరసాపురం రైల్వే స్టేషన్ జంక్షన్‌గా మారుతుంది. చివరి స్టేషన్ అన్న పేరు నుంచి తప్పుకోనుంది. ఇప్పటికీ నరసాపురం నుంచి భీమవరం మీదుగా నిడదవోలు, గుంటూరు, విజయవాడ, నాగర్‌సోల్, బెంగళూరు, హుబ్లీ, ధర్మవరం, లింగంపల్లి, హైదరాబాద్‌కు రైళ్లు రాకపోకలు సాగిస్తున్నాయి.మరోవైపు కోటిపల్లి - నరసాపురం రైల్వే లైన్ పనులు పూర్తయితే నరసాపురం జంక్షన్‌గా మారుతుంది. అందుకే కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణా

(మిగతా 2లో)




## ప్రధాని మోదీకి తెదేపా ఎంపీ అపురూప కానుక



దిల్లీ: జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీకి తెదేపా ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు అపురూప కానుకను అందజేశారు. ప్రధానిగా హ్యాట్రిక్ విజయం సాధించిన మోదీ లఘు చిత్రాన్ని ఓ చేనేత కుటుంబానికి చెందిన దంపతులతో ప్రత్యేకంగా నేయించారు. ఈ కానుకను ప్రధానికి స్వయంగా అందజేశారు. ఎంపీ అప్పలనాయుడు సూచన మేరకు ఈ చిత్రాన్ని విజయనగరం లోక్‌సభ నియోజకవర్గ పరిధిలోని ఎచ్చెర్ల అసెంబ్లీ నియోజకవర్గం లావేరు మండలానికి చెందిన బాసిన నాగేశ్వరరావు, లక్ష్మి దంపతులు జూన్ మొదటి వారం నుంచి 40 రోజుల పాటు శ్రమించి పూర్తి చేశారు. మూడు అడుగుల వెడల్పు, ఆరు అడుగుల పొడవు కలిగిన చేనేత వస్త్రంపై మోదీ

(మిగతా 2లో)

## విద్యార్థులు ఇష్టపడి తినేలా మధ్యాహ్న భోజనం ఉండాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం నాణ్యతా ప్రమాణాలు కలిగిఉండాలని, ఆ దిశగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అధికారులకు పిలుపునిచ్చారు. మధ్యాహ్న భోజనం కొరకు బడికి వచ్చే విద్యార్థులు చాలా మంది ఉన్నారని, ఇటువంటి పరిస్థితిల్లో పిల్లలు ఇష్టపడి తినేలా ఆహారం మరింత నాణ్యత కలిగి ఉండాలని స్పష్టం చేసారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం పథకం అమలుపై విద్యా శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి స్టీరింగ్ మరియు పర్యవేక్షణ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన బుధవారం మధ్యాహ్నం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం పథకం అమలు తీరును స్వయంగా పరిశీలించడం జరిగిందన్నారు. వాటిలో రైస్ మినహా, మిగిలిన మెనూ అంతా బాగుందని తెలిపారు. మధ్యాహ్న భోజనంకు ఉపయోగించే బియ్యం బాగాలేకపోతే వాటిని తిప్పి పంపాలని కలెక్టర్ సూచించారు. గిరిజన సంక్షేమ పాఠశాలల్లో ఈ పథకాన్ని మరింత పటిష్టంగా అమలుచేయాలని ఆదేశించారు. రైస్ బాగుండేలా చూసుకోవాలని, స్టోరేజ్ సమస్య లేకుండా చూడాలని గిరిజన సంక్షేమ శాఖాధికారిని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి ఎంపీడీఓ వారి పరిధిలోని పాఠశాలలను సందర్శించి, మధ్యాహ్న భోజన పథకం అమలు,ఉపాధ్యాయులు,

విద్యార్థుల హాజరుతో పాటు పారిశుధ్యం పనులను పరిశీలించాలని జెడ్పి సీఈఓకు తెలిపారు. వారంలో రెండు పాఠశాలలు సందర్శించాలని కలెక్టర్ ఆదేశించారు. యుపీహెచ్సీ, పిహెచ్సీ పరిధిలోని వైద్యాధికారులు పాఠశాలలను సందర్శించి విద్యార్థుల ఆరోగ్యాన్ని పరిశీలించాలని, ఏడాదిలో నాలుగు సార్లు పర్యవేక్షించాలని కలెక్టర్ తెలిపారు.

(మిగతా 2లో)

## ఎమ్మెల్సీ ఉప ఎన్నిక నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** స్థానిక సంస్థల కోటాలో ఈ నెల 30వ తేదీన జరగనున్న ఎమ్మెల్సీ ఉప ఎన్నిక నిర్వహణకు సంబంధించి పటిష్ట ఏర్పాట్లు చేయాలని, శాంతిభద్రతల సమస్య రాకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని ఉమ్మడి జిల్లా ఏఆర్వోలను, పోలీసు అధికారులను ఉమ్మడి జిల్లాల రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్ ఆదేశించారు. ఎమ్మెల్సీ ఉప ఎన్నిక నేపథ్యంలో ఉమ్మడి జిల్లాల అధికారులతో బుధవారం ఉదయం తన ఛాంబర్లో జేసీ ప్రత్యేకంగా సమావేశమయ్యారు.

ఈ నెల 30వ తేదీన ఉప ఎన్నిక జరగనున్న క్రమంలో తీసుకోవాల్సిన చర్యల గురించి అధికారులకు దిశానిర్దేశం చేశారు. అన్ని శాఖలు సమన్వయంతో వ్యవహరించి ఎన్నికను ప్రశాంతంగా జరిగేలా చూడాలని చెప్పారు. పోలింగ్ కేంద్రాల గుర్తింపు, జాబితా రూపకల్పన, బ్యాలెట్ పేపరు తయారీ, గుర్తుల కేటాయింపు తదితర అంశాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. సాంకేతికపరమైన విషయాల్లో ఆచితూచి వ్యవహరించాలని సూచించారు. అనుమతుల జారీకి సంబంధించి సింగిల్ విండో విధానం అమలు చేయాలని పేర్కొన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని దృష్టిలో ఉంచుకొని అన్ని కార్యకలాపాలు నిర్వహించాలని హితవు పలికారు. ఉమ్మడి జిల్లాల నుంచి సమావేశానికి హాజరైన ఏఆర్వోలు, పోలీసు అధికారులు అక్కడి పరిస్థితులను రిటర్నింగ్ అధికారికి వివరించారు. వారు చేపడుతున్న చర్యల గురించి తెలిపారు.

విశాఖపట్టణం, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి జిల్లాల ఏఆర్వోలు కె. మోహన్ కుమార్, కె. పద్మావతి, వై. శ్రీనివాసరావు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాలలో జాతీయ చేనేత దినోత్సవం



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): స్థానిక ఎస్ వి ఎల్ ఎన్ ప్రభుత్వ డిగ్రీకళాశాల లో బుధవారం జాతీయ చేనేత దినోత్సవ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ విష్ణుమూర్తి మాట్లాడుతూ చేనేత వస్త్రాలను, చేనేత కార్మికులను ప్రోత్సహించాలని అలాగే దేశీయ పరిశ్రమలనుకూడా ప్రోత్సహించాలని కోరారు. కార్యక్రమంలో చేనేత వస్త్రధారణతో విద్యార్థులు అలరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్స్, బోధన సిబ్బంది,బోధ నేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అవగాహన



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): స్థానిక చిట్టివలస జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 9,10 వ తరగతి విద్యార్థులకు పలు అంశాల పై బుధవారం అవగాహన కార్యక్రమం జరిగింది. కార్యక్రమం లో పాల్గొన్న భీమిలి ట్రాఫిక్ ఎస్ ఐ చిరంజీవి రావు విద్యార్థులకు రోడ్ భద్రత నిబంధనలు చట్టాల పని తీరు, శిక్షలు, గంజాయి, మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలు తదితర అంశాల పై అవగాహన కల్పించారు. ప్రధానోపాధ్యాయిలు పాట్నూరు మురళీ మోహన్ రావు మాట్లాడుతూ వివిధ ప్రాంతాలనుండి పాఠశాల కు సైకిళ్లపై వస్తున్న విద్యార్థులు రోడ్ నిబంధనలు తప్పక పాటిస్తు రోడ్ కు ఎడమ వైపు నుండే రావడం ద్వారా ప్రమాదాలనుండి స్వీయ రక్షణ చేసుకోవాలని కోరారు.కార్యక్రమం లో ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జీవో నం.3, గిరిజన ప్రత్యేక డి.ఎస్సిపై స్పష్టత ఇవ్వాలి



చింతపల్లి, (విశాఖ సమాచారమ్): ఈనెల 9న జరిగే ప్రపంచ ఆదివాసి దినోత్సవం రోజున ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు జీవో నెంబర్ 3కు చట్టబద్ధత కల్పించడంతోపాటుగా ఏజెన్సీ ప్రాంత గిరిజనుల ప్రత్యేక డీఎస్సీపై స్పష్టత కల్పించాలని ఆదివాసి మాతృ బహు భాష ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పాంగి. శ్రీను డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరకు వ్యాలీలో ఎన్నికల ప్రచారంలో భాగంగా వచ్చిన చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే జీవో నెంబర్ 3ని అమలు చేసి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని, కాబట్టి ఇచ్చిన మాట నిలబెట్టుకుని ఏజెన్సీ ప్రాంతంలో ప్రభుత్వ ఉద్యోగాలలో శత శాతం ఉద్యోగాలు ఆదివాసులకే కల్పించాలని కోరారు. గతంలో జీవో నెంబర్ 3ను ప్రభుత్వం కల్పించిందని, అయితే ఈ జీవోను తొలగించడం వల్ల ప్రస్తుతం చదువుకున్న గిరిజన నిరుద్యోగ యువతకు ప్రభుత్వ ఉద్యోగాలలో చేరాలంటే అందని ద్రాక్షగా మారింది. ఈ జీవోను పునరుద్ధరణ చేయకుండా డీఎస్సీ భర్తీ చేసిన గిరిజన నిరుద్యోగులకు ఎటువంటి ఉపయోగం లేదని, కావున ప్రభుత్వం వీలైనంత త్వరగా ప్రపంచ ఆదివాసి దినోత్సవం రోజునే గిరిజన స్పెషల్ డీఎస్సి, జీవో నెంబర్ 3, గిరిజన ప్రాంతంలో ఉన్న చట్టాలు పటిష్టంగా అమలు చేయుటకు స్పష్టత ఇవ్వాలని ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# మన్యం జిల్లాలో చేనేతకు ప్రత్యేక గుర్తింపు ఉంది



పార్వతీపురం,పాలకొండ (విశాఖ సమాచారమ్): దేశంలో వ్యవసాయ రంగం తర్వాత అతి పెద్దది చేనేతరంగమని, అటువంటి రంగాన్ని మరింత అభివృద్ధి చేయాల్సి ఉందని పాలకొండ రెవిన్యూ డివిజనల్ అధికారి వి.వి.రమణ అభిప్రాయపడ్డారు. చేనేత, జౌళి శాఖ మరియు పాలకొండ వీవర్స్ అధ్వర్యంలో 10వ జాతీయ చేనేత దినోత్సవ కార్యక్రమం బుధవారం స్థానిక శ్రీ కోటదుర్గా వీవర్స్ సొసైటీ లో ఘనంగా జరిగింది. కార్యక్రమంలో ముందుగా పాలకొండ శ్రీ కోట దుర్గా వీవర్స్ సొసైటీ అవరణలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి వీవర్స్ కాలనీ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. శ్రీ కోట దుర్గా వీవర్స్ సొసైటీ ఆవరణలో చేనేత ఉత్పత్తుల ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసారు.ఈ కార్యక్రమానికి పాలకొండ ఆర్డీఓ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఆర్‌డిఓ మాట్లాడుతూ నేతన్నలను ఆదుకునేందుకు ప్రభుత్వం పలు పథకంను అమలు చేసిందని, ఈ పథకాల ద్వారా చేనేత కళాకారులకు మేలు జరిగిందని చెప్పారు. మార్కెట్లో డిమాండ్ ఉంటే భావితరాలు చేనేత వస్త్రాలు వాడేందుకు ముందుకు వస్తారన్నారు. అందరం చేనేత వస్త్రాలు వినియోగించి చేనేతని ప్రోత్సహించాలాన్నారు. మానవ మనుగడలో చేనేత ఉత్పత్తుల ప్రభావం ఉంటుందని ఆయన అన్నారు. చేనేత ఉత్పత్తులకు కేంద్ర ప్రభుత్వం తరపున ముద్ర లోన్ అందజేయడం జరుగుతుందని అందులో భాగంగా 100 రోజుల యాక్షన్ ప్లాన్ తయారు చేయడం జరిగిందని అందులో 12 మందికి అందజేయడం జరుగుతుందన్నారు. ఈ చేనేత ఉత్పత్తులపై అవగాహన అవసరమన్నారు. కార్యక్రమంలో ఇద్దరు చేనేత కళాకారులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా క్లస్టర్ పథకము ద్వారా 12 మంది నేతవారికి మగ్గం ఉపకరణాలు మరియు 1 మగ్గం అంద చేసారు.ఈ కార్యక్రమంలో చేనేత జౌళి శాఖ సహాయ అభివృద్ధి అధికారి నల్ల వెంకటరమణ, చేనేత రంగ ప్రతినిధులు, చేనేత కార్మికులు పాల్గొన్నారు.

| | |
|---|---|
| పంచాంగం | గురువారం 08 -08-2024<br>క్రోధి నామ సంవత్సరము<br>దక్షిణాయణం, వర్షరుతువు<br>శ్రావణ మాసం |
| తిథి | : శు. చవితి రా. 09.43 |
| నక్షత్రం | : ఉత్తర రా. 10.11 |
| వర్జ్యం | : లేదు |

# ఈ నెల 9న శ్రీ నూకాంబికా ఆలయంలో ఉచిత సామూహిక వరలక్ష్మీ వ్రతాలు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేల్పు ఆరాధ్య దైవం అనకాపల్లి శ్రీ నూకంబిక అమ్మవారి దేవస్థానంలో ప్రతి సంవత్సరం వలె ఈ సంవత్సరం క్రోధి నామ సంవత్సర దక్షణాయనం వర్షఋతువు శ్రావణమాసం శుక్లపక్షం హస్తా నక్షత్ర పూర్వక పంచమి ఈనెల 9న మొదటి శుక్రవారం ఉదయం 8 గంటలకు సామూహిక వరలక్ష్మి వ్రతాలు ఉచితంగా జరుపబడతాయని ఆసక్తిగల భక్తులు తమ పేర్లను ఆలయ కార్యాలయంలో నమోదు చేసుకోవాల్సిందిగా ఆలయ కార్య నిర్వహణ అధికారి బండారు ప్రసాద్ తెలిపారు. అలాగే 11వ తేదీన సప్తమి స్వాతి నక్షత్రంతో కూడిన మొదటి ఆదివారం విశేష మైన రోజు సందర్భంగా బాలాలయంలో అమ్మవారినీ నింబు పత్రములు (వేపాకులు)తో ప్రత్యేక అలంకరణ చేస్తున్నట్టు ఆయన తెలిపారు. అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి కృపా కటాక్షాలు పొందాలని భక్తులను ఈవో ప్రసాద్ కోరారు.

# సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాలలో చేనేత దినోత్సవం



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): హెూంసైన్స్ విభాగ ఆధ్వర్యంలో బుధవారం చేనేత దినోత్సవం నిర్వహించినట్లు విభాగాధిపతి సోని తెలిపారు. గతవారం మంచి ఏర్పాటైన చేనేత వారోత్సవాలు బుధివారంతో ముగిసాయని తెలిపారు. ఈ కార్యక్రమలో భాగంగా విర్యార్థినులు చేనేత వస్త్రాల పట్ల అందరికి అవగాహన కల్గేలా డాక్యుమెంటరీ ప్రదర్శించారు వివిధ ప్రాంతాల పోచంపల్లి, గద్వాల్, మంగళగిరి, గుంటూరు, వెంకటకగిరి , కంచి, నారాయణపేట చేనేత వస్త్రాల ని ధరించి వాటి ప్రత్యేకతలని వివరించారు. అనంతరం ఫాషన్ వాక్ లో పెద్దఎత్తున విద్యార్థినులు, అధ్యాపకులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డా.లక్ష్మీప్రభ, న్యాయ నిర్ణేత గా డా.పి.కె. జయలక్ష్మివ్యవహరించారు. . చేనేత మన సంస్కృతి అని, చేనేత కార్మికుల్ని ఆదరించడం మన కర్తవ్యమని అతిథులు పేర్కొన్నారు. కార్యక్రమంలో సోని, నివ్య, శ్రీజ, గాయత్రి, దిపాలి పాల్గొన్నారు.

# ఆర్‌టిసి కాంట్రాక్టు కార్మికులు సమస్యలు పరిష్కరించాలి



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): ఆర్టీసీ కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ & ఎంప్లాయిస్ ఫెడరేషన్ కన్వీనర్ బి వి రమణ, సిఐటియు జిల్లా కోశాధికారి గొర్లి వెంకటరమణ డిమాండ్ చేశారు. బుధవారం పార్వతీపురం సుందరయ్య భవణంలో పార్వతిపురం ఆర్టీసీ డిపో పరిధిలోని కాంటాక్ట్ కార్మికులతో సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్వతీపురం ఆర్టీసీ డిపో పరిధిలో మెకానిక్ లు, సహాయకులుగా 19 మంది గత పది సంవత్సరము లుగా పనిచేస్తున్నారని ప్రతి రెండేళ్లకు వీళ్ళ జీతాలు సవరిస్తూ ప్రభుత్వం టెండర్ మంజూరు చేస్తుందని తెలిపారు. టెండర్‌లో కాంట్రాక్టర్లకు నిర్దేశించిన నిబంధనలకు అనుగుణంగా జీతాలు చెల్లించటం లేదని కార్మికులకు ఇస్తున్న జీతాలలో కోతలు విధిస్తున్నారని దీనివల్ల కష్టపడి పనిచేసే కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు, ఇప్పటికైనా పెరుగుతున్న ధరలకు అనుగుణంగా జీతాలు పెంచాలని అన్ స్కిల్డ్, సెమిస్కిల్డ్ గా పనిచేస్తున్న వాళ్ళందరినీ స్కిల్ వర్కర్స్ గా పరిగణించి జీతాలు సవరించాలని డిమాండ్ చేశారు. అలాగే పెరిగిన జీతాలను ఏప్రిల్ నుంచి అమలు చేయాలని డిమాండ్ చేశారు ఇప్పటికే ఈ సమస్యలను ఆర్టీసీ డిపో మేనేజర్ మరియు కాంట్రాక్టు ప్రతినిధులకు తెలియజేశామని రెండు రోజుల లోగా కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని ,లేని యెడల పార్వతిపురం డిపో ఆర్టీసీ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై ఆందోళన ఉదృతం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పి భాస్కరరావు, ఎం త్రినాధ, బి కృష్ణ కాంత్ తదితరులు పాల్గొన్నారు.

# (మొదటి పేజీ తరువాయిలు)

## క్యూఆర్ కోడ్‌తో పాస్ పుస్తకాలు

గతంలో తెదేపా హయాంలో చేపట్టిన మద్యం విధానాలపై చర్చ జరిగింది. ఎక్సైజ్ విధానంలో అక్రమాలకు తావులేకుండా మార్పులు, చేర్పులపైనా చర్చించారు. మత్స్యకారుల ప్రయోజనాలకు విఘాతం కలిగించేలా ఉన్న 217 జీవోను రద్దు చేస్తూ కేబినెట్ తీర్మానించాం" అని పార్థసారథి తెలిపారు.

**ఆ పాస్‌పుస్తకాలు వెనక్కి**

"సర్వే రాళ్లపై జగన్ బొమ్మ, పేరు తొలగించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. రాజముద్ర ఉన్న కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీకి నిర్ణయం తీసుకుంది. జగన్ బొమ్మలతో ఉన్న పాస్ పుస్తకాలను వెనక్కి తీసుకోనుంది. రీ సర్వేపై క్యాబినెట్‌లో రెవెన్యూశాఖ నోట్ సమర్పించింది. దీనివల్ల తలెత్తిన వివాదాలపైనా చర్చ జరిగింది. గత ప్రభుత్వ విధానం వల్ల రీ-సర్వేపై ఆందోళన ఉందని మంత్రులు తెలిపారు. భూ యజమానుల్లో ఆందోళనతో గ్రామాల్లో వివాదాలు పెరుగుతాయని మంత్రులు అభిప్రాయపడ్డారు. రీ- సర్వే ప్రక్రియను అబేయెన్స్‌లో పెట్టాలని నిర్ణయించాం" అని తెలిపారు.

**మెడికల్ కాలేజీల్లో పోస్టుల పెంపునకు గ్రీన్ సిగ్నల్**

"నేషనల్ మెడికల్ కమిషన్ నిబంధనలకు అనుగుణంగా విజయనగరం, రాజమహేంద్రవరం, ఏలూరు, మచిలీపట్నం, నంద్యాలలో 150 సీట్లతో నిర్మించిన కొత్త వైద్య కళాశాలల్లో గతంలో మంజూరైన పోస్టులకు అదనంగా మరో 380 పోస్టులు భర్తీ చేయాలన్న ప్రతిపాదనను ఆమోదించింది. ఫేజ్- 2కింద పాడేరు, మార్కాపురం, పులివెందుల, ఆదోని, మదనపల్లెలో నిర్మించిన వైద్య కళాశాలల్లో 2024-25 విద్యాసంవత్సరానికి సంబంధించి 100 సీట్లతో మొదటి సంవత్సరం ఎంబీబీఎస్ కోర్సు ప్రారంభించడానికి చేసిన ప్రతిపాదనకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. గుజరాత్‌లో ఉన్న పీపీపీ మోడల్‌ను అధ్యయనం చేయాలని సీఎం సంబంధిత శాఖల మంత్రులు, అధికారుల్ని ఆదేశించారు" అని వెల్లడించారు.

**జీవో 40 రద్దు.. సున్నిపెంటకు కేటాయించిన 280 ఎకరాలు వెనక్కి**

"జీవో నంబర్ 40 రద్దు కోసం జలవనరుల శాఖ చేసిన ప్రతిపాదనకు ఆమోదం లభించింది. మే 11, 2023న జారీ చేసిన జీవో 40 ప్రకారం నంద్యాల జిల్లా సున్నిపెంట గ్రామ పంచాయతీకి కేటాయించిన 280.74 ఎకరాల భూమిని రద్దు చేస్తూ.. దాన్ని తిరిగి నీటిపారుదల శాఖకు బదలాయించే ప్రతిపాదనకు క్యాబినెట్ ఆమోదం. ఈ భూమిని అన్ని చట్టాలను పరిగణనలోకి తీసుకొని శ్రీశైలం దేవాలయాన్ని అభివృద్ధి చేసేందుకు రూపొందించిన మాస్టర్ ప్లాన్‌కు వినియోగించుకోవాలని సూచన. రాష్ట్రంలో సంతానోత్పత్తి రేటు తక్కువగా ఉండటంపై చర్చించాం. రాష్ట్ర భవిష్యత్తులో యువత జనాభా తగ్గిపోనుంది. ఎక్సైజ్‌శాఖలో మెరుగైన విధానాలు ప్రవేశపెట్టాలని నిర్ణయించారు. ఇతర రాష్ట్రాల్లో ఉన్న విధానాలను అధ్యయనం చేయాలని నిర్ణయించాం" అని మంత్రి పార్థసారథి వివరించారు.

## జగన్ కేసుల విచారణపై సుప్రీంకోర్టులో కీలక పరిణామం..!

**సుప్రీంకోర్టు వ్యాఖ్యలు**

రఘురామ పిటిషన్లపై ఈ ఏడాది మే 2న సీబీఐ అఫిడవిట్ దాఖలు చేసింది. జగన్ అక్రమాస్తుల కేసు వివరాలు, పురోగతిని సుప్రీంకోర్టుకు నివేదిక ఇచ్చింది. డిశ్చార్జ్ పిటిషన్లు వేసి విచారణ ముందుకు సాగనివ్వటం ట్లేదని తెలిపింది. ఈ కేసులో ఇప్పటికి 39 క్వాష్, 95 డిశ్చార్జ్ పిటిషన్లు దాఖలు చేశారని పేర్కొంది. క్వాష్, డిశ్చార్జ్ పిటిషన్లపై తీర్పులు ఇచ్చేలోపే జడ్జీలు బదిలీ అవుతున్నారని వివరించింది. ఈ కేసులో ఉన్న నిందితులంతా శక్తిమంతులే అని సీబీఐ నివేదికలో వెల్లడించింది. అయితే సీబీఐ దాఖలు చేసిన అఫిడవిట్‌లో పేర్కొన్న అంశాలు ఆశ్చర్యకరంగా ఉన్నాయని జస్టిస్ సంజీవ్ ఖన్నా వ్యాఖ్యానించారు.

**విచారణ వాయిదా**

ఈ క్రమంలోనే ఆరుగురు జడ్జిలు మారిపోవడం, రిటైర్ కావడం జరిగిందని రఘురామ తరఫు న్యాయవాది సుప్రీంకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. కోర్టు ఇచ్చిన ఆదేశాలు తప్పు అంటూ కాలయాపన చేస్తున్నారని జస్టిస్ సంజీవ్ ఖన్నా అసహనం వ్యక్తం చేశారు. దీనికి, ట్రయల్‌కి సంబంధం లేదని ఆయన అన్నారు. డిశ్చార్జ్ పిటిషన్లు వేస్తున్నారని ట్రయల్ ముందుకు సాగకుండా ఇది అడ్డంకిగా మారుతోందని న్యాయస్థానానికి సీబీఐ వివరించింది. తదుపరి విచారణ కోసం ఈ కేసును నవంబర్ కు వాయిదా వేస్తూ సుప్రీం కోర్టు నిర్ణయం తీసుకుంది.

## ఐపిఆర్‌లో పీజీ డిప్లమా కోర్సు ప్రారంభం

తెలిపారు. ఈ కోర్సులో 13 రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు, 4గురు విదేశీ విద్యార్థులు ప్రవేశం పొందారన్నారు. వీరిలో అధికశాతం మంది వైద్యులు, న్యాయవాదులు, పరిశోధకులు, ఉన్నత విద్య వంతులు ఉన్నారన్నారు. కార్యక్రమంలో నోవెల్ పేటెంట్ సర్వీసెస్ లిమిటెడ్ డైరెక్టర్ పి.మురళీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వారంలో ఒక్క రోజైనా చేనేత వస్త్రాలు ధరించండి: పవన్ విజ్ఞప్తి

అంబాసిడర్‌గా ఉంటాను అని చెప్పాను. ఆ క్రమంలోనే నేత వస్త్రాలను ధరిస్తున్నాను. అదే విధంగా యువత, ఉద్యోగులు వారంలో ఒక రోజైనా చేనేత వస్త్రాలను ధరిస్తే ఈ రంగంపై ఆధారపడ్డవారికి ధీమా కలుగుతుంది" అన్నారు.

## తెలుగు ఎమ్.పి.లకు ఢిల్లీ లో సన్మానం

అభినందనీయమని ఈ సందర్భంగా విశాఖ ఎమ్.పి. ఎమ్.శ్రీభరత్ పేర్కొన్నారు.అసోసియేషన్ సభ్యులు కోరిన విధంగా సహకరిస్తామన్నారు.

## కోనసీమ వాసులకు కేంద్రం శుభవార్త

జిల్లా వాసులు స్వాగతిస్తున్నారు.

మచిలీపట్నం - నరసాపురం మార్గాన్ని రైల్వే రూట్లో కలపాలని బ్రిటీష్ హయాంలోనే ప్రతిపాదించారు. దీనిని పట్టాలెక్కించేందుకు మోదీ సర్కార్ ఫైనల్ లొకేషన్ సర్వేకు ఆదేశించింది. 69 కిలోమీటర్ల మేర కొత్త లైనుకు పలు చోట్ల ఉప్పుటేర్లపై వంతెనలు వేయాల్సి ఉంది. ఈ కారణంగా భారీ వ్యయమవుతుందని అప్పట్లో ఈ ప్రతిపాదనను పెండింగ్ పెట్టారు. ప్రస్తుతం రైలులో మచిలీపట్నం వెళ్లాలంటే గుడివాడ వెళ్లి అక్కడి నుంచి రైలు మారాలి. అదే నరసాపురం నుంచి మచిలీపట్నం లైను పూర్తయితే మొగల్తూరు, బంటుమిల్లి మీదుగా వెళ్లొచ్చు. దీనివల్ల కోస్తా తీరం వెంబడి రైలు మార్గం ఏర్పడుతుంది. ప్రస్తుతం ఈ బడ్జెట్‌లో సర్వే పనులు చేపడుతున్నట్టు రైల్వే మంత్రి ప్రకటించారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో ప్రకటించిన రైల్వే బడ్జెట్‌లో కోటిపల్లి రైల్వే లైనుకు రూ. 3వందల కోట్లు కేటాయించారు. ఈ నిధులను పూర్తిస్థాయిలో వినియోగించి ప్రాజెక్టు పనులను వేగవంతం చేస్తామని మంత్రి వెల్లడించారు. 2120 కోట్ల అంచనాతో చేపట్టిన నరసాపురం-కోటిపల్లి రైల్వే లైన్‌కు ఇప్పటి వరకు బడ్జెట్‌లో రూ. 1181.10 కోట్లు కేటాయించారని, ప్రస్తుతం 2024-25 బడ్జెట్ లో రూ. 125 కోట్లు కేటాయించామని రైల్వే మంత్రి పేర్కొన్నారు. అంతేగాకుండా 57.21 కిలోమీటర్ల మేర చేపట్టే కోటిపల్లి-నరసాపురం రైల్వే లైన్ నిర్మాణానికి ఇంకా 253.77 హెక్టార్ల భూమి సేకరించాల్సి ఉందని కూడా మంత్రి తెలిపారు.

ఈ కొత్త రైల్వే లైన్ వల్ల కోనసీమ జిల్లాల్లోని అమలాపురం, రాజోలుకు రైలు మార్గం ఏర్పడుతుంది. దీంతో పాటు విశాఖ, రాజమండ్రి మధ్య మెయిన్ లైన్‌లో ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు ఇది ప్రత్యమ్నాయంగా కూడా ఉపయోగపడుతుంది. ఇప్పటికే ఈ ప్రాజెక్టులో మూడు భారీ వంతెనల నిర్మాణం చివరి దశకు చేరుకుంది. భూసేకరణ కూడా 75శాతం పూర్తయ్యింది. నిధులు పూర్తిస్థాయిలో ఉంటే ట్రాక్ పనులు స్పీడందుకోనున్నాయి. ఆక్వా, కొబ్బరి ఎగుమతులతో పాటు ఆయిల్ గ్యాస్ నిక్షేపాలు సమృద్ధిగా ఉన్న ఉభయగోదావరి జిల్లాలను కలుపుతూ కోటిపల్లి - నరసాపురం మచిలీపట్నం రైల్వే లైన్ పనులు పూర్తయితే ఎగుమతులు పెరిగి తీర ప్రాంతం అభివృద్ధి చెందుతుందని స్థానికులు కొండంత ఆశతో ఉన్నారు. ఆలస్యం చేయకుండా రైల్వే లైన్ పనులు మొదలెట్టాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. కోస్తా తీర ప్రాంత వాసుల చిరకాల కోరికను కేంద్ర ప్రభుత్వం వీలైనంత తర్వగా నెరవేర్చాలని కోరుకుందాం.

## ప్రధాని మోదీకి తెదేపా ఎంపీ అపురూప కానుక

చిత్రాన్ని తీర్చిదిద్దారు.

బుధవారం స్వయంగా ఎంపీ అప్పలనాయుడు మోదీకి ఈ చిత్రపటాన్ని అందజేయగా.. ఆయన చాలా సంతోషం వ్యక్తం చేశారు. చాలా చాలా ధన్యవాదాలు అన్నారు. జాతీయ చేనేత దినోత్సవం రోజున ఈ కానుక అందుకోవడం ఓ తీయని జ్ఞాపకంగా భావిస్తున్నట్లు మోదీ తెలిపారు. 40 రోజులపాటు శ్రమించి చేనేత వస్త్రంపై రూపొందించిన బాసిన నాగేశ్వరరావు, లక్ష్మి దంపతులను ప్రధాని అభినందించారని అప్పలనాయుడు తెలిపారు. అంతేకాకుండా పీవీజీ రాజు జీవిత చరిత్ర పుస్తకాన్ని కూడా మోదీకి అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కేంద్ర మాజీ మంత్రి అశోక్ గజపతిరాజు గురించి మోదీ అడిగారని తెలిపారు. అశోక్ గజపతిరాజు ఎలా ఉన్నారు? ఆయన ఆరోగ్యం ఎలా ఉంది? అని వాకబు చేశారన్నారు. పీవీజీ రాజు జీవిత చరిత్ర పుస్తకాన్ని ఇవ్వగానే నాలుగైదు పేజీలు తిరగేశారని.. ఆయన ఫొటోలను మోదీ పరిశీలనగా చూశారన్నారు. గుడ్.. గుడ్.. అని ప్రశంసించారని అప్పలనాయుడు తెలిపారు. పీవీజీ రాజు ఒక సామాజిక చైతన్యవేత్త అని ప్రధాని కొనియాడారన్నారు.

## విద్యార్థులు ఇష్టపడి తినేలా మధ్యాహ్న భోజనం ఉండాలి

అనారోగ్య సమస్యతో ఉన్న విద్యార్థులను ఆర్బిఎస్ నోడల్ అధికారికి తెలియజేయాలని డిఎంహెచ్ఓను ఆదేశించారు. జిల్లాలో మధ్యాహ్న భోజన పథకం పక్కాగా అమలుకావాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

జిల్లా విద్యాశాఖాధికారి ఎల్.చంద్రకళ మాట్లాడుతూ జిల్లాలో 584 ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు ఉన్నాయన్నారు. వీటిలో 61,228 మంది విద్యార్థులు మధ్యాహ్న భోజన పథకాన్ని తీసుకుంటున్నట్లు ఆమె వివరించారు. ప్రస్తుతం 98 శాతంగా ఉన్న ఈ పథకం శత శాతం విద్యార్థులు వినియోగించుకునేలా కృషిచేస్తున్నట్లు తెలిపారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకం అమలుతీరుపై ఆమె కలెక్టరుకు వివరించారు.

ఈ సమావేశంలో సమగ్ర శిక్ష ఏపీసీ శ్రీనివాస్, డిఆర్డిఏ పీడీ ఎం. శోభారాణి, బిసీ వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీదేవి, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ సమాచారమ్

గురువారం 08-08-2024


## బంగ్లాదేశ్.... భారత్

బంగ్లాదేశ్ లోని పరిస్థితులు భయం కలిగించడానికి బదులు మన దేశంలో కొందరికి ఆనందం కలుగచేస్తున్నాయి. ఆ పరిస్థితులు ఇక్కడా రావాలని ట్విట్టర్ లో గట్టిగా కోరుకుంటున్నారు కొందరు ప్రతిపక్ష 'దేశ భక్తులు' చాలా మంది దేశ విదేశీ సెలబ్రిటీ జర్నలిస్టులు, మేధావులతో సహా...

బంగ్లాదేశ్ లోని హింసాత్మక సంఘటనలను, పరిస్థితులను నిర్లజ్జగా సమర్థిస్తున్నారు.

అయితే, మన దేశంలో కూడా ప్రతిపక్షాలు గతంలో అటువంటి ప్రయత్నాలు చేసారు.

అవే, 2019లో మోది ప్రభుత్వం ఏర్పడిన కొద్ది నెలలకే, సరిగ్గా ఇప్పుడు బంగ్లాదేశ్ లో మొదలు పెట్టినట్లే సీఏఏ ఆందోళనలు అంటూ డిసెంబర్ 2019లో మొదలు పెట్టారు. ఢిల్లీ రోడ్లు నెలల తరబడి బ్లాక్ చేశారు. ఒక పథకం ప్రకారం దేశ, విదేశీ సెలబ్రెటీలు ఆ ఆందోళనలు నిర్వహిస్తున్న ప్రాంతాలను దర్శించడం, వారి విజిట్స్ పై దేశ విదేశీ మీడియాలో కథనాలు రావడం జరిగింది. కొందరు సెలబ్రెటీలు రావడానికి కోట్లలో ఫీజులు కూడా పుచ్చుకున్నారు అని వార్తలు కూడా వచ్చాయి. డిసెంబర్ లో మొదలయిన ఈ ఆందోళనలు ఫిబ్రవరి నాటికి మత ఘర్షణలగా రూపు దాల్చి చిట్ట చివరకు పోలీసు కాల్పులు, దహనాలు, పెట్రోల్ బాంబు దాడులు వంటివి జరిగాయి. అంకిత్ శర్మ అనే పోలీసు ఆఫీసర్ ని దారుణంగా చంపి శవాన్ని కుళ్లు కాలువలో పారేశారు. ఈ విధ్వంసం అంతా ఒక ప్రణాళిక ప్రకారం మొదలు పెట్టారు. దీని వెనుక ముఖ్యంగా ఆప్, కాంగ్రెస్ పార్టీలు ఉన్నాయి. మత ఘర్షణలు చెలరేగి చాలా మంది చనిపోయి, కోట్ల విలువైన ఆస్తులు ధ్వంసం అయ్యాక కానీ ఆందోళనలు తగ్గలేదు.

అలాగే, షాహీన్ బాగ్ ఆందోళనలు ఆగిన 6 నెలలకు మళ్ళీ ఢిల్లీ లోనే రైతుల ఆందోళనలు అంటూ ఢిల్లీ హర్యానా/పంజాబ్ హై వేలు నెలల తరబడి దిగ్బంధనం చేశారు.

ఏకంగా అక్కడే నివాసం ఉండటానికి అని తాత్కాలిక ఇళ్లు, టెంట్ హౌస్ లు రోజూ వందల మందికి వండి పెట్టడానికి కిచెన్లు ఏర్పాటు చేసుకున్నారు.

అంత భారీ ఎత్తున అన్ని నెలల పాటు వందల/వేల మందితో ఆందోళన నిర్వహించడం అంటే కొన్ని వందల కోట్ల ఖర్చు. ఎవరు భరించారు ఈ ఖర్చు? అక్కడ ప్రాంతాన్ని మిలిటరీ తరహా కంటోన్మెంట్ వంటి ప్రాంతంగా మార్చడానికి వెనుక ఉన్న శక్తులు ఏవి? సాధారణ బీద రైతులు అంత భారీ ఏర్పాట్లు నెలల తరబడి చేయగలరా?

పోలీసులకు మద్దత్తు తెలుపవలసిన ఢిల్లీ ఆప్ ప్రభుత్వం రాజ్యాంగ విలువలకు విరుద్ధంగా, ఆందోళన కారులకు అన్ని సదుపాయాలు అంటే ట్యాంకర్స్ తో మంచినీరు, ఆహార పదార్ధాలు, జనరేటర్లు మొదలగు ఏర్పాటు చేసి వారికి సహాయ సహకారాలు అందచేస్తూ ప్రత్యక్ష మద్దత్తే ఇచ్చింది.

ఈ ఆందోళన కారులు ఢిల్లీ లోపలికి రావడానికి అని అనుమతి తీసుకుని, పెద్ద పెద్ద ట్రాక్టర్లు, JCB లు, లారీలు తీసుకు వచ్చి ఢిల్లీలో విధ్వంసం సృష్టించి, పోలీసులను చితక బాది చివరిగా ఎర్రకోట మీద ఖలిస్తాన్ జండా ఎగురవేశారు.

షాహీన్ బాగ్ ఆందోళనలు సమయంలో కానీ, రైతుల ఉద్యమం అప్పుడు కానీ ఆందోళన కారులు ఎంత రెచ్చగొట్టినా, కేంద్ర ప్రభుత్వం పూర్తిగా సంయమనం పాటించింది.

పోలీసులు ఒక్క బులెట్ పేల్చినా, ఆ అవకాశాన్ని ఉపయోగించుకుని, ఆందోళన కారులను రెచ్చగొట్టి ఆందోళన ఉధృత రూపం దాల్చేటట్లు చేద్దాం అని ఆశతో ఎదురు చూసిన కుట్రల ముఠా కు మోదీ ప్రభుత్వం ఆందోళన కారులతో వ్యవహరించిన తీరు చూసి బిత్తరపోయింది.

ఇంటెలిజెన్స్ సమాచారాన్ని ఆధారం చేసుకుని, దేశ శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకుని పంతానికి పోకుండా మోదీ రైతు బిల్లులను పూర్తిగా ఉపసంహరించుకుని sadaru ముఠా ఆశలపై పూర్తిగా నీళ్లు గుమ్మరించింది.

ఆ సమయంలో మోదీ ప్రభుత్వం వ్యవహరించిన తీరు చూసి చాలా మంది జాతీయవాదులకే కోపం వచ్చింది. ప్రభుత్వానికి పూర్తి మెజారిటీ ఉన్నా ఆందోళన కారుల తో కఠినంగా వ్యవహరించకుండా చవట లాగా ప్రభుత్వాన్ని నడుపుతున్నాడు మోదీ అని చాలా ఘాటుగా విమర్శించారు.

మోదీ కి అప్పటికే ముఖ్యమంత్రి గా/ప్రధాని గా సుమారు 20 సం.ల అనుభవం ఉంది. కేంద్ర మరియు పక్క రాష్ట్రల మద్దత్తు లేకపోయినా 2002లో జరిగిన అల్లర్లను అతి తొందరగా, తక్కువ ప్రాణనష్టం తో (గతంలో కాంగ్రెస్ హయాంలో జరిగిన ముజఫర్ నగర్, నెల్లి, ఢిల్లీ సిక్కుల ఊచకోత వంటి అల్లర్లు తో పోలిస్తే) అదుపు చేయగలిగారు. కచ్ భూకంపం వంటి భారీ విపత్తును విజయవంతం గా ఎదుర్కొన్నారు.

అందుకని షాహీన్ బాగ్ ఆందోళనలు మరియు రైతుల ఆందోళనలు వెనుక మద్దత్తు ఇస్తున్న ప్రజలు ఎవరు?గ్రూపులు ఏవి? అని చూసుకుని, ఈ ఆందోళనలకు దేశవ్యాప్త మద్దత్తు లేదు, అలాగే పంజాబ్, ఢిల్లీ హర్యానా యూపీలో కూడా కొన్ని రైతు గ్రూపుల మద్దతు మాత్రమే ఢిల్లీ రైతు ఆందోళనలకు మద్దత్తు ఉంది అని నిర్ధారించుకుని, ఆ ఆందోళనలను ఎక్కువ రోజులు సాగనిచ్చి వారే అలసిపోయేటట్లు చేశారు తప్పఆందోళన కారులు ఎంత రెచ్చగొట్టినా, ఆఖరు కు ఎర్రకోట మీద దాడి చేసినా పోలీసులను గానీ, మిలిటరీ ని గానీ ఉపయోగించలేదు.

బాగా వయసు అనుభవం, పాలనా అనుభవం, జీవితంలో అనేక కఠిన పరీక్షలు ఎదుర్కొని విజయవంతం గా వాటిని దాటుకుని పైకి ఎదిగిన నాయకుడు మోదీ చేతిలో భారత దేశం సురక్షితంగా ఉంది.

ఊరికే అది బాగా లేదు ఇది బాగాలేదు అని పరిపాలన లో కన్నాలు వెతుకుతూ మోది ని దింపేద్దాం అన్న శక్తుల కు మద్దత్తు ఇచ్చి ఏ పరిపాలనా అనుభవం లేని, ఏ కష్టాలు ఎదుర్కొని, స్వంతంగా నిర్ణయాలు తీసుకోలేని రాహుల్ వంటి వాడి చేతిలో దేశాన్ని పెడితే జరగబోయే దారుణ పరిణామాలకు మనమే బాధ్యులం అవుతాం.

నీ ప్రాణం, నువ్వు అమితంగా ప్రేమించే నీ కుటుంబ సభ్యుల ప్రాణాలు క్షేమంగా ఉండాలి అన్నా, నువ్వు కూడబెట్టుకున్న ఆస్తులు నువ్వు నీ పిల్లలు అనుభవించాలన్నా దేశం ప్రశాంతంగా ఉంటేనే అవి సాధ్య పడతాయి. అంతా బాగుంది నాకేం ఫరవాలేదు అనుకునే రోజులు కావు.

నా ఉద్యోగం, నా కుటుంబం, నా సంపాదన అంటూ గిరిగీసుకుని కూర్చొని మనం ఉన్న ఊర్లో, రాష్ట్రంలో,దేశంలో , ప్రపంచంలో జరుగుతున్న పరిణామాలను గమనించకుండా నిర్లక్ష్యం చేస్తే భారీ మూల్యం చెల్లించుకోవలసి వస్తుంది.

బంగ్లాదేశ్ లో హిందువులపై, హిందూ దేవాలయాలు పై జరుగుతున్న దాడుల గురించి వస్తున్న వీడియోలు భయం కల్పిస్తున్నాయి.

తస్మాత్ జాగ్రత్త.


**CHANGE OF NAME**

I, **SURISETTY BHANU BHAVANI (New Name) W/o SURISETTY VENKATA VARA PRASAD** previously called **MALLA BHANU** alias **BHAVANI** Resident of D.No. 54-8-12/3 Isukathota, Opp. Nandi Temple, H.B.Colony, Visakhapatnam, Pin- 530022, Andhrapradesh. Now changed my Name from **MALLA BHANU** alias **BHAVANI (Old Name)** to **SURISETTY BHANU BHAVANI (New Name).** Today Onwards use my new name for all further transaction.


## తెలుగుదేశం పార్టీలో చేరిన వైసిపి కార్పొరేటర్ నీలిమ భాస్కర్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** విశాఖపట్నం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ విశాఖ జిల్లా మాజీ అధ్యక్షులు దాడి రత్నాకర్ , మాజీ శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ ల ఆధ్వర్యంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ యాదవ్ సమక్షంలో వైసిపి అనకాపల్లి 80వ వార్డ్ కార్పొరేటర్ కొణతాల నీలిమ మరియు 80 వార్డు ఇంచార్జ్ కొణతాల భాస్కర్ రావు తెలుగుదేశం పార్టీ లో చేరారు. ఈ కార్యక్రమంలో పీలా శ్రీనివాస్ విశాఖ తూర్పు శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు మాజీ శాసనసభ్యులు గిడ్డి ఈశ్వరి, పాల్గొన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో కార్పొరేటర్ నీలిమ భాస్కర్ వార్డు ఇంచార్జ్ కొణతాల భాస్కర్ తెలుగుదేశం పార్టీ లో చేరడం పెద్ద చర్చినీ అంశంగా మారింది.

## ప్రభా కిరణం

మానవ జీవితం ఒక దీర్ఘ ప్రయాణం, కోరికలనే లగేజీ ఎంత తగ్గించుకొంటే ప్రయాణం అంత హాయిగా సాగుతుంది, ఈ దీర్ఘ ప్రయాణాన్ని భగవదనుగ్రహంతో దివ్య ప్రయాణంగా మలచుకోవాలి. జీవితమొక సవాలు, దానిని ధైర్యముగా ఎదురుకోవాలి, ఎట్టి పరిస్థితుల్లోనూ బలహీనతలకు చోటియ్యరాదు, బలహీనులు ఎంతటి చిన్న కార్యాన్నయినా సాధించలేరు, కనుక మానవుడు మానసిక బలాన్ని సంపాదించుకోవాలి,అందుకు మనస్సు దైవవిశ్వాసంతో కూడివుండాలి.మంచిపైన విశ్వాసము, చెడుపైన అవిశ్వాసము పెంచుకోవాలి, కష్టాలు కదిలిపోయే మేఘాలలాగ వస్తుంటాయి, పోతుంటాయి, వీటికి భయపడకూడదు, మనిషన్నవాడు సుఖదుఃఖములో సమత్వాన్ని పాటించాలి, దివ్యగమ్యాలను చేరుకోవాలి.

## సమస్య విన్నారు... పరిష్కారానికి భరోసా ఇచ్చారు



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఎమ్మెల్యే విజయ్ చంద్ర నిర్వహించిన ప్రజా దర్బార్ కు మంచి స్పందన కనిపించింది ప్రాంతాలకు చెందిన మహిళలు, నిరుద్యోగ యువత, పెద్దలు అధిక సంఖ్యలో హాజరై వినతిలు సమర్పించారు ప్రతి ఒక్కరి సమస్య క్షుణ్ణంగా ఆలకించి సంబంధిత అధికారులు దృష్టికి సమస్యను తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు కొన్ని సమస్యలను అక్కడికి అక్కడే పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నారు. తమ సమస్యలు విన్నవించుకొని అవకాశం దొరకడం పై ప్రజలు ఆనందంగా వ్యక్తం చేస్తున్నారు.

## విడిపోదాం.......!

ఎంతో ఇష్టమైన జోడి ప్రేమకు పావురాలలా నడిచే కథలో కల్యాణ ఘట్టం ఒక వినూత్న వేడుక.....

వేడుక వేగంగానె ముగింపు పలుకుతోంది వేదనలు ఎక్కువయిన వేధింపులతో.

వేధింపులు ఇరు ప్రక్కలా పరస్పర ప్రతి బంధానాల పై లేవన్నెత్తు తున్న నమ్మకం.

నమ్మకం ఉండాలంటే నాణ్యమైన బంధాలు ఏర్పడాలి...అలాంటి బంధం నిలువట్లే....

నిలువలేని అనుబంధం విలువ లేనిదే వీధి పోరాటలతో విడిపోతున్న కాపురాలు.....

కాపురమంటే ఎదో కార్యం రోజు ముగిసే శోభన వ్యవహారం కాదు నూరేళ్ళ పాటు పెరిగే వంశానికి నాంది....

నాంది పునాది కాస్త నించోలేక విడిపోతున్న జంటలు విడాకులే తుది నిర్ణయం ఇలాంటివి రోజు సామాన్యమే

సామాన్యుడి కుటుంబాలలోనే అనుకుంటే ఆగ్ర వర్ణ కాపురాలే కూలిపోతున్నాయి......

విధి నచ్చలేదంటే విడి పోదామంటున్నా వివాహిత వనితల వటువులు.....

పరిష్కారం.....పరస్పర చర్చలే చర్చించుకుంటే చెలిమి పెరుగుతుంది!లేకపోతె పెళ్లి పెటాకులవుతుంది...... ఒక భావనకు మరో ఆలోచన.

కొలచిన రామ జగన్నాథ్, విశాఖపట్నం

## చేనేత కార్మికులను అన్ని విధాల ఆదుకుంటాం





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** చేనేత వస్త్రాలు ధారణ దేహానికి ఆరోగ్యాన్ని సమకూర్చుతాయని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ తెలిపారు. సోమవారం పాయకరావుపేట చేనేత సహకార సంఘ భవనం నందు ఏర్పాటు చేసిన చేనేత వస్త్రాల ప్రదర్శనను ఆమె సందర్శించారు. కలెక్టర్ మాట్లాడుతూ స్వతంత్ర ఉద్యమంలో భాగంగా 1905సం.లో విదేశీ వస్త్రాలను బహిష్కరిస్తూ స్వదేశీ వస్త్రాలను ప్రోత్సహించే ఉద్దేశంతో స్వదేశీ ఉద్యమం నిర్వహించబడిందని, ఆ సందర్భాన్ని పురస్కరించు 2015వ సం. నుండి గౌ. ప్రధాన మంత్రి ప్రతి సంవత్సరం ఆగస్టు 7 తేదీన జాతీయ చేనేత దినోత్సవం గా ప్రకటించినట్లు చెప్పారు. చేనేత కార్మికుల సంక్షేమానికి అన్నివిధాల సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. సంఘం లోని సీనియర్ చేనేత కార్మికులను సత్కరించారు.ఆప్కో సహాయ సంచాలకులు ఆర్.వి.మురళీకృష్ణ మాట్లాడుతూ మన దేశంలో ప్రాచీన కాలం నుండి చేనేత వస్త్రాలు తయారవుతున్నాయన్నారు. చేనేత కళాకారులు వస్త్రాల నేతలో అనేక రికార్డులను కూడా నెలకొల్పడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత అభివృద్ధి అధికారి రమణమ్మ, మండల రెవెన్యూ అధికారి, మండల ప్రజాపరిషత్ అధికారి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్వర్ణ పతక విజేత పార అథ్లెట్ లక్ష్మణ్ కు ఆర్థిక సాయం అందజేసిన ఎంపీ సీ.ఎం రమేష్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా కోటపాడు మండలం జోగన్నపాలెం గ్రామ యువకుడు పుట్టుకతో పోలియో కారణంగా అంగవైకల్యం ఉన్న తనకు క్రీడలు మీద ఉన్న ఆసక్తి తో ఇటీవలే జాతీయస్థాయిలో జరిగిన రన్నింగ్ పోటీల్లో బెంగళూరులో 400 మీటర్లు రన్నింగ్ విభాగంలో గోల్డ్ మెడల్ సాధించడం అలాగే 100 మీటర్లు రన్నింగ్ విభాగంలో సిల్వర్ మెడల్ సాధించిన తీరును అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు శ్రీ సీ.ఎం రమేష్ గారు ప్రశంసించారు.మరో కొన్ని రోజుల్లో జాతీయ స్థాయి పోటీల నిమిత్తం శిక్షణ తీసుకుంటున్న లక్ష్మణ్ ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నాడని స్థానిక నాయకులు ద్వారా తెలుసుకొని బుధవారం క్యాంపు కార్యాలయం లో లక్ష్మణ సోదరులు గంగాధర్ కు శిక్షణ ఖర్చుల నిమిత్తం కొంత ఆర్థిక సాయం ఎం.పీ వ్యక్తిగత రాజకీయ కార్యదర్శి విజయ్ నాయుడు అందజేశారు.ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ ప్రతిభకు పేదరికం , అంగవైకల్యం అడ్డుకాకూడదు అని రానున్న రోజుల్లో జాతీయ స్థాయిలో పోటీలకు సిద్ధం అయ్యి దేశం తరుపున విజయం చేకూరెలా సాధన చేయాలి అని లక్ష్మణ్ కు భవిష్యత్తులో అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు.

## బాల కార్మికులను గుర్తించేందుకు ఆగస్టు 9 నుంచి ప్రత్యేక డ్రైవ్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో బాల కార్మికులను గుర్తించేందుకు ఆగస్టు 9వ తేదీ నుంచి ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని, తదుపరి చర్యలకు ఉపక్రమించాలని టాస్క్ ఫోర్స్ కమిటీ సభ్యులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. ఎన్.సి.పి.సి.ఆర్.(నేషనల్ కమిషన్ ఫర్ ప్రొటక్షన్ ఆఫ్ ఛైల్డ్ రైట్స్) మార్గదర్శకాలకు అనుగుణంగా కార్యాచరణ రూపొందించుకొని బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి చేయాలని సూచించారు. కలెక్టరేట్ మీటింగు హాలులో బుధవారం సాయంత్రం జరిగిన జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. పలు అంశాలకు సంబంధించి జిల్లా అధికారులు తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు.


కార్మిక శాఖకు అన్ని విభాగాల అధికారులు పూర్తి తోడ్పాటు అందించాలని, బాల కార్మికులను గుర్తించే విషయంలో సహాయ సహకారాలు అందించాలని సూచించారు. ఆగస్టు 9 నుంచి 31వ తేదీ వరకు జిల్లా పరిధిలోని అన్ని కంపెనీలు, ప్రయివేటు వ్యాపార సంస్థలు, దుకాణాలు, ఫ్యాక్టరీలు, ఇతర పరిశ్రమలను తనిఖీ చేయాలని, అక్కడ పని చేసేవారి వివరాలను సేకరించాలని చెప్పారు. ఎన్.సి.పి.సి.ఆర్. మార్గ దర్శకాలకు అనుగుణంగా 14 ఏళ్ల లోపు వాళ్లు ఎక్కడా కూడా పని చేయడానికి వీలు లేదని, సంస్కరణల తర్వాత 15 నుంచి 18 ఏళ్ల వరకు వయసు కలిగిన యువత నిర్దేశించిన సంస్థల్లో పని చేయొచ్చని.. ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకొని డ్రైవ్ చేపట్టాలని స్పష్టం చేశారు. 15 నుంచి 18 ఏళ్ల వయసు కలిగిన వారు ప్రమాదం లేని కంపెనీల్లో మాత్రమే పని చేయాలని, ప్రమాదకర కంపెనీల్లో పని చేయడానికి వీలులేదని పేర్కొన్నారు. నిబంధనలు అతిక్రమించి కార్యకలాపాలు సాగించే కంపెనీలపై దృష్టి సారించాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. అలాగే పెళ్లిళ్ల సీజన్ కావటంతో చాలా క్యాటరింగ్ సంస్థలు పాఠశాల విద్యార్థులను వినియోగించుకొనే అవకాశం ఉందని, పెళ్లిళు జరిగే ప్రాంతాలను కూడా తనిఖీ చేయాలని అక్కడ బాల కార్మికులు ఉన్నట్లయితే చర్యలకు ఉపక్రమించాలని చెప్పారు. ఆనందపురం, పద్మనాభం మండలాల పరిధిలో వలస కార్మికులు ఎక్కువగా ఉంటారని, బ్రిక్స్ కంపెనీల్లో చిన్నారులను పనికి ఉపయోగించే అవకాశం ఉందని దీనిపై అధికారులు దృష్టి సారించాలని ఆదేశించారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమించి వ్యవహరించినట్లయితే చట్టపరమైన చర్యలకు ఉపక్రమించాలని కలెక్టర్ పేర్కొన్నారు.

2021 ఆగస్టులో టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు అయినప్పటి నుంచి ఇప్పటి వరకు వివిధ సంఘటనల్లో తొమ్మిది కేసులు నమోదు చేశామని కార్మిక శాఖ ఉప కమిషనర్ సునీత సమావేశంలో భాగంగా తెలిపారు. కనీస వేతనం అమలు చేయని యాజమాన్య సంస్థలపై 126 కేసులు నమోదు చేశామని వివరించారు. కార్మిక చట్టాలను పటిష్టంగా అమలు చేస్తున్నామని, ఎన్.సి.పి.సి.ఆర్. మార్గదర్శకాలను తు.చ. తప్పక పాటిస్తున్నామని పేర్కొన్నారు. ఈ ఏడాది శ్రమ నుంచి పిల్లలకు స్వతంత్రత అనే థీమ్ తో ఎన్.సి.పి.సి.ఆర్. ఈ ఏడాది ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తోందని గుర్తు చేశారు.

సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ కుమార్, కార్మిక శాఖ ఉప కమిషనర్ సునీత, ఏసీఎల్ రమాదేవి, డీఎస్వో సూర్యప్రకాశ రావు, డీఈవో చంద్రకళ, ఎస్.ఎస్.ఎ. పీవో శ్రీనివాసరావు, బీసీ వెల్ఫేర్ అధికారిణి శ్రీదేవి, డీఎంఅండ్‌హెచ్వో జగదీశ్వరరావు, ఐసీడీఎస్, పోలీసు తదితర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయం లను పరిశీలించిన ఐటీడీఏపిఓ

**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** ఐ.టి.డి.ఎ. ప్రాజెక్టు అధికారి ఎస్. సేథు మాధవన్ కురుపాం మరియు గుమ్మలక్ష్మీపురం మండలాలలో పర్యటించి నిర్మాణపనులు, ఆశ్రమ పాఠశాలలు, గర్భిణీ హాస్టల్ లను తనిఖీచేసారు. కురుపాంలో నిర్మాణంలో గల ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల పనులను పరిశీలించి, మిగిలిన పనులను వెంటనే పూర్తిచేయవలసినదిగా ఆదేశించారు. కురుపాం లో గల బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించి వంటగది, స్టాకురిజిస్టరు తనిఖీచేసారు. వంటగది పరిశీలించి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఆహార పదార్ధాలు నాణ్యతతో తయారుచేయాలని సూచించారు. పాఠశాల ఆవరణలో తుప్పలను వెంటనే తొలిగించాలని, శానిటేషను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. గుమ్మలక్ష్మీపురం మండలంలో మండలం పెంగువ గొరడ వద్ద హాట్ బజార్ నిర్మాణ పనులను, జీఎల్ పురం మండలం ఈఆర్ రోడ్డు నుంచి కనాసింగ్ వరకు రోడ్డు ఏర్పాటు పనులను ప్రాజెక్టు అదికారి పరిశీలించారు. (గర్భిణీ స్త్రీల హాస్టల్)ని తనిఖీ చేసారు గర్భిణీ స్త్రీలతో మాట్లాడి హాస్టలులో కల్పిస్తున్న సౌకర్యాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. పౌష్టికాహారం సక్రమంగా అందించాలని, గిరిశిఖర గ్రామాలలో గల హైరిస్క్ కేసులను ముందుగానే గర్భిణీల హాస్టల్ కు




తీసుకురావాలని సిబ్బందికి సూచించారు.

గొరడ గ్రామంలోని బాలుర ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసి వంటగది, సరుకుల నిల్వ గది, డార్మిటరీలు, పరిసరాలు, డైనింగ్ హాల్ క్షుణ్ణంగా పరిశీలించారు. సరుకుల రిజిస్టరు, ఇతర రిజిస్టర్ లు తనిఖీచేశారు. విద్యార్థులు, సిబ్బందితో ముఖాముఖి మాట్లాడారు. సరుకులను జాగ్రత్తగా నిల్వ చేయాలని ఆయన ఆదేశించారు. ఎలుకలు, ఏ ఇతర క్రిమి కీటకాలకు అందుబాటులో లేకుండా అన్ని చర్యలు చేపట్టాలని ఆయన స్పష్టం చేశారు. ఆహార పదార్థాల తయారీలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆయన ఆదేశించారు. శుభ్రమైన నీటిని వాడాలన్నారు. మెనూ ఖచ్చితంగా అమలు చేయాలని ఆయన ఆదేశించారు.

# జెస్టేషనల్ డయాబెటిస్ వారికి ప్రత్యేకమైన ఆహారం

మీరు డయాబెటిస్‌తో బాధపడుతూ, స్వీట్లను తినడానికి ఇష్టపడితే, టెన్షన్ ఫ్రీగా ఉండండి మరియు రుచికరమైన మరియు ఆరోగ్యకరమైన ఈ కుకీలను ప్రయత్నించండి. గర్భవతి కావడం నిజంగా ఒక అందమైన అనుభవం. కానీ దాని స్వంత సవాళ్లు లేకుండా కాదు. మధుమేహం ఉన్న మహిళలకు, ఈ సమయంలో వారి రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుకోవడం మరింత కీలకం.

అంతే కాదు, గర్భధారణ సమయంలో హార్మోన్ల హెచ్చు తగ్గుల కారణంగా కొంతమంది మహిళలకు మధుమేహం వచ్చే ప్రమాదం ఉంది. ఇలాంటి సమయంలో, ఆశించే తల్లికి మరియు త్వరలో పుట్టబోయే బిడ్డకు ఎలాంటి ప్రమాదం జరగకుండా ఉండేందుకు ఆరోగ్యకరమైన మరియు సమతుల్య ఆహారంపై దృష్టి పెట్టడం చాలా ముఖ్యం.



అయితే ఇలాంటి సమయంలో ప్రెగ్నెన్సీ కోరికలు వచ్చినప్పుడు ఏమి జరుగుతుంది? షుగర్ లెవెల్స్ పెరిగే ప్రమాదం ఉన్నందున, మీరు ఇష్టపడేది ఏదైనా తినలేరు. కాబట్టి, ఏమి చేయాలి? శుభవార్త ఏమిటంటే, మీకు మరియు మీ బిడ్డకు సురక్షితంగా ఉంటూనే మీ కోరికలను తీర్చగల ఆరోగ్యకరమైన స్నాక్స్ పుష్కలంగా ఉన్నాయి.

కాబట్టి తిరిగి కూర్చోండి, విశ్రాంతి తీసుకోండి మరియు మీ గర్భధారణ సమయంలో ఆరోగ్యకరమైన చిరుతిండి ప్రపంచంలోకి ప్రవేశిద్దాం.

గర్భవతిగా ఉండటం నిజంగా ఒక అందమైన అనుభవం - కానీ దాని స్వంత సవాళ్లు లేకుండా కాదు. మధుమేహం ఉన్న మహిళలకు, ఈ సమయంలో వారి రక్తంలో చక్కెర స్థాయిలను నిర్వహించడం మరింత కీలకం.

అంతే కాదు, గర్భధారణ సమయంలో హార్మోన్ల హెచ్చు తగ్గుల కారణంగా కొంతమంది మహిళలకు మధుమేహం వచ్చే ప్రమాదం ఉంది. ఇలాంటి సమయంలో, ఆశించే తల్లికి మరియు త్వరలో పుట్టబోయే బిడ్డకు ఎలాంటి ప్రమాదం జరగకుండా ఉండేందుకు ఆరోగ్యకరమైన మరియు సమతుల్య ఆహారంపై దృష్టి పెట్టడం చాలా ముఖ్యం.

**డయాబెటిక్ గర్భిణీ స్త్రీలకు ఆరోగ్యకరమైన స్నాక్స్**

1. కాల్చిన మఖానా (ఫాక్స్‌నట్స్): తక్కువ కేలరీలు మరియు ఫైబర్ అధికంగా ఉండే ఈ కరకరలాడే మరియు తేలికపాటి స్నాక్స్ తినండి. వారు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయ పడతారని కూడా పిలుస్తారు, ఇది డయాబెటిక్ గర్భిణీ స్త్రీలకు అద్భుతమైన ఎంపిక.

**2. మూంగ్ దాల్ చాట్:** ఈ ఉప్పగా మరియు రుచిగా ఉండే అల్పాహారం ప్రోటీన్ మరియు ఫైబర్‌తో నిండి ఉంటుంది, ఇది మధ్యాహ్న స్నాక్‌కి సరైన ఎంపిక. మొలకెత్తిన మూంగ్ పప్పు, ఉల్లిపాయలు, టమోటాలు మరియు మసాలా దినుసుల కలయిక సంతృప్తికరమైన మరియు ఆరోగ్యకరమైన స్నాక్ ఎంపికను సృష్టిస్తుంది.

**3. వెజిటబుల్ పోహా కట్లెట్స్:** ఈ రుచికరమైన కట్లెట్స్ చదునైన అన్నం (పోహా) మరియు మిశ్రమ కూరగాయలతో తయారు చేస్తారు. అవి నిస్సారంగా వేయించినవి, వీటిని డీప్-ఫ్రైడ్ స్నాక్స్‌కు ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయంగా మారుస్తాయి. పోహాలో కేలరీలు తక్కువగా ఉంటాయి మరియు ఐరన్ అధికంగా ఉంటుంది, ఇది గర్భిణీ స్త్రీలకు ఆదర్శవంతమైన చిరుతిండి .

**4. కాల్చిన తీపి బంగాళాదుంప ఫ్రైలు:** కొన్ని ఫ్రైలను ఆరాటపడుతున్నా, కొవ్వు మరియు కొలెస్ట్రాల్ గురించి ఆందోళన చెందుతున్నారా? బదులుగా ఈ కాల్చిన స్వీట్ పొటాటో ఫ్రైలను ఎంచుకోండి. తీపి బంగాళాదుంపలు ఫైబర్ మరియు విటమిన్ల యొక్క గొప్ప మూలం, మరియు కాల్చినప్పుడు, అవి మధుమేహ గర్భిణీ స్త్రీలకు అపరాధం లేని స్నాక్ ఎంపికగా మారతాయి.

**5. బచ్చలికూర మరియు పనీర్ స్టఫ్డ్ పరాటా:** భారతీయ వంటకాల్లో పరాఠాలు ప్రధానమైనవి, మరియు ఈ స్టఫ్డ్ వెర్షన్ సాంప్రదాయ వంటకానికి ఆరోగ్యకరమైన ట్విస్ట్‌ను జోడిస్తుంది. బచ్చలికూరలో ఐరన్ మరియు ఫోలిక్ యాసిడ్ పుష్కలంగా ఉంటుంది, అయితే పనీర్ ప్రొటీన్‌ను అందిస్తుంది, ఈ స్నాక్‌ను మధుమేహం ఉన్న గర్భిణీ స్త్రీలకు పోషకమైన ఎంపికగా చేస్తుంది.

**6. మసాలా కాల్చిన చిక్పీస్:** చిక్పీస్, ప్రియమైన చనా, ప్రొటీన్ మరియు ఫైబర్ యొక్క అద్భుతమైన మూలం. చాట్ మసాలా మరియు జీలకర్ర వంటి మసాలా దినుసులతో కాల్చినప్పుడు, అవి మధ్యాహ్నపు కోరికలను తీర్చడానికి సరైన రుచి మరియు క్రంచీ స్నాక్‌గా మారుతాయి.

**7. క్యారెట్ స్టిక్స్‌తో దోసకాయ మరియు పుదీనా పెరుగు డిప్:** వంట మరియు వేయించడానికి ఇబ్బంది పడకూడదనుకునే గర్భిణీ మమ్మా కోసం, ఇది ఉత్తమ ఎంపిక, చేతులు డౌన్! ఈ రిఫ్రెష్ డిప్ పెరుగు, దోసకాయ మరియు పుదీనాతో తయారు చేయబడింది మరియు క్యారెట్ స్టిక్స్‌తో ఖచ్చితంగా జత చేయబడింది.

పెరుగులో కాల్షియం మరియు ప్రొబయోటిక్స్ పుష్కలంగా ఉంటాయి, అయితే దోసకాయలు మరియు క్యారెట్లు విటమిన్లు మరియు ఫైబర్ను అందిస్తాయి. మధుమేహం ఉన్న గర్భిణీ స్త్రీలకు ఇది ఆరోగ్యకరమైన మరియు శీతలీకరణ చిరుతిండి ఎంపిక.

డయాబెటిక్ గర్భిణీ స్త్రీ కావడం వల్ల మీరు రుచి లేదా పోషకాహారం విషయంలో రాజీ పడాల్సిన అవసరం లేదు. ఈ ఆరోగ్యకరమైన స్నాక్స్‌తో, మీరు మీ రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరంగా ఉంచుతూ రుచికరమైన స్నాక్స్‌ని ఆస్వాదించవచ్చు.

# ప్రాణాపాయం కలిగించే డెంగ్యూ జ్వరాన్ని అరికట్టండానికి వంటింటి చిట్కాలు






డెంగ్యూ జ్వరం అనేది ప్రాణాంతక దోమల ద్వారా సంక్రమించే వైరల్ ఇన్ఫెక్షన్. ఇది ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మంది ప్రజలను ప్రభావితం చేస్తుంది. ప్రస్తుతం భారతదేశంలో డెంగ్యూ జ్వరం చాలా వేగంగా విస్తరిస్తోంది.

ఇటీవలి కాలంలో డెంగ్యూ కారణంగా మరణాల సంఖ్య ఎక్కువగా నమోదవుతోంది. దీంతో డెంగ్యూ జ్వరాలు విజృంభిస్తున్న ఈ సమయంలో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. భారతదేశంలో డెంగ్యూ కేసుల సంఖ్య పెరుగుతూనే ఉన్నందున, లక్షణాలను నిర్వహించడం మరియు రికవరీ ప్రక్రియలో సహాయపడే మార్గాలను కనుగొనడం యొక్క ప్రాముఖ్యతను అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం.

వైద్య చికిత్స తప్పనిసరి అయినప్పటికీ, డెంగ్యూ లక్షణాలను తగ్గించడంలో మరియు త్వరితగతిన కోలు కోవడాన్ని ప్రోత్సహించడంలో సాంప్రదాయ గృహ వైద్యాలు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. ఈ కథనంలో డెంగ్యూ లక్షణాలను నియంత్రించడానికి సాంప్రదాయ ఇంటి నివారణలను ఎలా ఉపయోగించాలో తెలుసుకోండి.

**బొప్పాయి ఆకు రసం:** డెంగ్యూ ఉన్నవారిలో ప్లేట్‌లెట్ కౌంట్ తక్కువగా ఉండటం ప్రారంభమవుతుంది. ఇది వాస్తవానికి మీకు ప్రమాదకరమైన పరిణామాలను కలిగిస్తుంది. కొన్ని తాజా బొప్పాయి ఆకులను తీసుకుని వాటిని చూర్ణం చేసి రసం తీయాలి. మీ ప్లేట్‌లెట్ కౌంట్‌ను పెంచడానికి మరియు లక్షణాలను తగ్గించడానికి 2 టీస్పూన్ల సారం రోజుకు రెండుసార్లు తీసుకోండి.

**వేప ఆకు:** వేప ఆకులు వివిధ ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంటాయి మరియు డెంగ్యూ జ్వరంతో పోరాడటానికి సహాయపడతాయి. కొన్ని వేప ఆకులను నీటిలో వేసి మరిగించి ఆ మిశ్రమాన్ని వడపోసి ఈ నీటిని తాగితే రోగ నిరోధక శక్తి చాలా రెట్లు పెరుగుతుంది.

ఇది మీ శరీరం డెంగ్యూ వైరస్‌తో పోరాడేలా చేస్తుంది. అలాగే, డెంగ్యూ జ్వరం వల్ల వచ్చే దురద నుండి ఉపశమనానికి వేపనూనెను స్థానికంగా ఉపయోగించవచ్చు.

**అల్లం:** చిన్న అల్లం ముక్కను గ్రైండ్ చేసి వేడి నీటిలో వేసి మరిగించాలి. అల్లం టీ రుచిని మెరుగుపరచడానికి తేనె మరియు నిమ్మరసం కలపండి మరియు ఈ లక్షణాలను వదిలించుకోవడానికి ఈ అల్లం టీని తాగండి. అల్లంలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు చాలా ఉన్నాయి.

ఇవి మంటను తగ్గించడానికి మరియు గొంతు నొప్పిని తగ్గించడానికి సహాయపడతాయి. తేనె మరియు నిమ్మకాయలు మంటను తగ్గించడంలో సహాయపడే సహజ నివారణలుగా పనిచేస్తాయి. నిమ్మకాయలో విటమిన్ సి కూడా ఉంటుంది, ఇది మీ రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది.

**పసుపు పాలు:** బంగారు పాలు అని కూడా పిలువబడే పసుపు పాలు మీ శరీరానికి అనేక అద్భుతాలు చేస్తాయి. ఒక గ్లాసు గోరువెచ్చని పాలలో ఒక టీస్పూన్ పసుపు కలపండి. పడుకునే ముందు ఈ అమృతాన్ని తాగండి. ఇది రోగనిరోధక శక్తిని పెంచు తుంది మరియు కోలుకోవడానికి సహాయపడుతుంది.

పసుపు ఒక శక్తివంతమైన సహజ యాంటీ ఇన్ఫ్లమేటరీ మరియు యాంటీ ఆక్సిడెంట్, ఇది వాపును తగ్గించడానికి మరియు రోగనిరోధక శక్తిని పెంచడానికి సహాయపడుతుంది. వెచ్చని పాలు పసుపును మరింత సులభంగా గ్రహించేలా చేస్తుంది, ఇది రక్తప్రవాహంలోకి వేగంగా చేరుకోవడానికి మరియు మరింత ప్రభావవంతంగా ఉండటానికి సహాయపడుతుంది.

**వెల్లుల్లి:** వెల్లుల్లి యొక్క కొన్ని రేకలను చూర్ణం చేసి, తేనెతో కలపండి. ఈ మిశ్రమాన్ని ప్రతిరోజూ ఉదయం ఖాళీ కడుపుతో తింటే రోగనిరోధక శక్తి పెరుగుతుంది. వెల్లుల్లిలో యాంటీ బాక్టీరియల్ మరియు యాంటీ వైరల్ లక్షణాలు ఉన్నాయి, ఇవి ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి మరియు రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడానికి సహాయపడతాయి. తేనె మంటను తగ్గిస్తుంది మరియు గొంతును ఉపశమనం చేస్తుంది.

డెంగ్యూ కోసం సాంప్రదాయ ఇంటి నివారణలు వైద్య చికిత్సను పూర్తి చేస్తాయి మరియు డెంగ్యూ లక్షణాల నుండి మీకు ఉపశమనం కలిగిస్తాయి. ఏదైనా నివారణను ప్రయత్నించే ముందు ఆరోగ్య సంరక్షణ నిపుణులను సంప్రదించడం ద్వారా మీ శ్రేయస్సుకు ప్రాధాన్యత ఇవ్వండి.

# నువ్వులతో ప్రయోజనాలెన్నో !



మనం ఎదుర్కొనే అనారోగ్యాలకు 90 శాతం పరిష్కారం మనం తినే ఆహారంలోనే ఉంటుంది. అందులోనూ ఇంటిలో వండే వంటలకు ఉండే ఆరోగ్య రహస్యాలే వేరు. కానీ చాలా మంది ఇంటి ఫుడ్ కంటే బయట ఫుడ్‌కే మక్కువ చూపిస్తారు. కొందరికి ఈ విషయం తెలియక పొరపాట్లు చేస్తే కొందరు తెలిసి కూడా లేనిపోని అనారోగ్యాల బారిన పడుతుంటారు. ఉదాహరణకు పీసీఓడీ. 80 శాతం మహిళలు ఈ సమస్యను ఎదుర్కొంటున్నారు. ఇందుకు నువ్వులు చక్కటి పరిష్కారం. రోజూ నువ్వులు తింటే పీసీఓడీ సమస్య తగ్గడంతో పాటు ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలున్నాయి.

నువ్వుల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఒక టేబుల్ స్పూన్ నువ్వులు అంటే 10 గ్రాముల నువ్వుల్లో 4శాతం ఫైబర్ ఉంటుంది. ఇది జీర్ణ వ్యవస్థను మెరుగుపరుస్తుంది. అలాగే ఊబకాయం, టైప్ 2 షుగర్ రాకుండా నియంత్రిస్తుంది.

రోజూ క్రమం తప్పకుండా ఒక స్పూన్ నువ్వులు తింటే గుండె జబ్బులకు కారణమయ్యే అధిక కొలెస్ట్రాల్, ట్రై గ్లిజరైడ్లు తగ్గుతాయి.

నువ్వుల్లో 15 శాతం సాచురేటెడ్, 41 శాతం పాలీ అన్‌శాచురేటెడ్, 39 శాతం మోనో శాచురేటెడ్ కొవ్వులు కలిగి ఉంటాయి. మోనో శాచురేటెడ్ కొవ్వులు.. గుండెజబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి.

వేయించిన నువ్వులు తింటే.. వాటిలో ఉండే ఆక్సలేట్, ఫైటేట్లు జీర్ణక్రియ, ప్రొటీన్ అబార్షన్ ఆటంకాలను తగ్గిస్తాయి.

నువ్వుల్లో జంతువుల్లో ఉండే అమినో ఆసిడ్ కూడా దొరుకుతుంది. శాకాహారులకు ఇది మంచి ఆహారం.

నువ్వులలో ఉండే లిగ్నాన్స్, విటమిన్ ఇ, యాంటీ ఆక్సిడెంట్లు రక్త ప్రవాహానికి సహాయపడుతాయి. వీటిలో ఉండే మెగ్నీషియం రక్తపోటును తగ్గిస్తుంది.

ఎముకల పెరుగుదలకు నువ్వులు మంచి ఆహారంగా ఉంటాయి. పొట్టు తీయని నువ్వుల్లో కాల్షియం అధికంగా ఉంటుంది.

రోజూ ఒక స్పూన్ నువ్వులు తినడం అలవాటు చేసుకుంటే.. బరువు తగ్గి శరీరం బిగుస్తుంది. అలాగే నడుం నొప్పి, రుతుక్రమం సమయంలో కడుపునొప్పి రాకుండా ఉంటాయి.

నువ్వులు తింటే థైరాయిడ్ కూడా తగ్గుతుందని వైద్యులు చెబుతున్నారు. వీటిలో ఉంటే సెలీనియం థైరాయిడ్ హార్మోన్లను బ్యాలెన్స్‌డ్‌గా ఉంచడంలో సహాయపడుతుంది. అందుకు అవసరమైన ఐరన్, విటమిన్ బి6 లను నువ్వులు సరఫరా చేస్తాయి.

# తల్లిపాలలో తెలియని మర్మాలెన్నో !



తల్లిపాలు పిల్లలకు ఎంతో మేలు చేస్తాయి. ప్రతి ఒక్క బిడ్డకు ఆరు నెలలు వచ్చేవరకు తల్లిపాలు కచ్చితంగా అవసరం. ఈ ఆరు నెలలు తల్లిపాలు తప్ప మరొకటి ఇవ్వద్దని చెప్తుంటారు. తల్లిపాల గొప్పతనం గురించి పరిశోధనలో మరో గొప్ప సంగతి బయట పడింది. తల్లిపాలలో మేయో-ఇనాసిటోల్ అనే చక్కెర పుష్కలంగా ఉంటుంది. ఇది నవజాత శిశువుల మెదడు ఎదుగుదలకు ఉపయోగ పడుతుంది. ఈ విషయాన్ని టిఫ్స్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు గుర్తించారు.

ఈ మధ్యకాలంలో మహిళలు అందం తగ్గిపోతుందని పిల్లలకు తల్లిపాలు ఇవ్వడం మానేస్తున్నారు. అలాంటి వారి పిల్లలు భవిష్యత్తులో ఆరోగ్య పరంగా ఎన్నో ఇబ్బందు లు ఎదుర్కొంటారంటున్నారు నిపుణులు. ఎందుకంటే తల్లిపాలు పిల్లలకు ఎంతో మేలు చేస్తాయి.

పుట్టినప్పటి నుండే మెదడులోని అనుసంధానాలు ఏర్పడుతుంటాయి దానికి తోడు మెరుగుపడుతూ వస్తుంటాయి. దీనివల్ల జెన్యు పరమైన అంశాలతో పాటు, జీవితంలో ఎదురయ్యే ఎన్నో అనుభవాలుకు దారి చూపు తుంటాయి. శిశువుల్లో తల్లిపాలు ముఖ్య పాత్రను పోషి స్తాయి, సూక్ష్మ పోషకాలు పుష్క లంగా లభిస్తాయి. శిశువులలో వివిధ దశలో మెదడు ఎదుగుదలను బట్టి తల్లిపాలలోని పోషకాల మోతాదులు మారిపోతుంటాయి. ఇది మరింత ఆశ్చర్యకరం. శిశువుకి జన్మని చ్చిన తర్వాత తొలి నెలల్లో తల్లిపాలలో పెద్ద మొత్తంలో మేయో-ఇనాసిటాల్ ఉంటుందని శాస్త్రవేత్తలు గుర్తించారు.

ఈ సమయంలోనే సినాప్సెస్ అంటే శిశువుల మెదడులో నాడి అనుసం ధానాలు చాలా వేగంగా ఏర్పడతాయి. మేయో ఇనాసిటోల్ శిశువుల నాడుల మధ్య ఉన్న అనుసంధానాల పరిమా ణం పెరగడానికి దానికి తోడు వాటి సంఖ్య పెరగడానికి తోడ్పడు తుంది. శిశువు పుట్టిన తొలినాళ్ల రక్తంలోని హాని కలిగించేవి మెదడులోకి చేరకుండా అడ్డుకునే బ్యాక్టీరియా అంత సమర్థంగా పనిచేయదు. దీనివల్ల శిశువు మెదడు ఆహారానికి చాలా ఎక్కువగా స్పందిస్తుండ వచ్చని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు.

ఏ దశల్లో ఎంత మేయో-ఇనాసిటాల్ అవసరమనేది తేలకపోయిన, మొత్తానికి మెదడు సంపూర్ణ ఆరోగ్యానికి మంచి ఫలితాలు చూపిస్తుండటం గమనించాల్సిన విషయం. అంతేకాకుండా శాస్త్రవేత్తల పరిశీలనతో మెరుగైన పాలపొడి తయారీకి ఈ అధ్యాయం మంచి ఫలితాలకు ఎంతో తోడ్పడతాయని శాస్త్రవేత్తలు ఆశిస్తున్నారు. ఇక ఇప్పుడైనా అందం గురించి ఆలోచించకుండా, పిల్లలకు తల్లి పాలు పట్టిస్తే ఆరోగ్యంగా ఉండటమే కాకుండా మెదడుకి ఎంతో మేలు చేస్తుందని తెలుసుకోవాలి.

# రోజూ పరగడుపున ఆ ఒక్కటి తింటే సమస్యలకు చెక్ పెట్టినట్టే



ప్రతి భారతీయుడి కిచెన్‌లో తప్పకుండా లభించే మసాలా దినుసు లవంగం. లవంగాన్ని వివిధ రకాల వంటల్లో రుచి, వాసన కోసం వినియోగిస్తుంటారు. కానీ దీంతో అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలున్నాయని చాలామందికి తెలియదు. ఇదొక సూపర్ ఫుడ్ లాంటిది. నిత్యం ఎదుర్కొనే చాలా సమస్యలకు దీంతో పరిష్కారం లభిస్తుందంటారు ఆరోగ్య నిపుణులు. ఆ వివరాలు తెలుసుకుందాం..

మనిషి ఎదుర్కొనే వివిధ రకాల అనారోగ్య సమస్యలకు పరిష్కారం ప్రకృతిలో లభించే పదార్థాల్లోనే ఉంది. సాధారణంగా భారతీయులు ఎక్కువగా ఉపయోగించే మసాలా దినుసులు ఆరోగ్యపరంగా చాలా మేలుచేకూరుస్తాయి. ఇందులో లవంగం కీలకమైందిగా చెప్పాలి. మన చుట్టూ లభించే వస్తువులు లేదా పదార్థాలతో ఆరోగ్యాన్ని చాలా వరకు సంరక్షించుకోవడమే కాకుండా ఫిట్‌గా ఉండవచ్చు. లవంగంతో ఆరోగ్య ప్రయోజనాలతో పాటు బరువు కూడా తగ్గించుకోవచ్చు. రోజూ పరగడుపున లవంగం తినడం వల్ల చాలా లాభాలున్నాయి. పరగడుపున లవంగం తీసుకుంటే ఆరోగ్య పరంగా కలిగే లాభాలేంటో చూద్దాం.

అన్నింటికంటే ముఖ్యమైనది బరువు తగ్గించుకోవడం. మీ బరువు తగ్గించాలంటే లవంగం అద్భుతంగా పనిచేస్తుంది. ఉదయం వేళ సాధారణంగా శరీరం మెటబోలిజం తక్కువగా ఉంటుంది ఈ పరిస్థితుల్లో లవంగం తినడం వల్ల మెటబోలిజం వేగవంత మౌతుంది. ఎప్పుడైతే మెటబోలిజం వేగవంతమౌతుందో జీర్ణక్రియ మెరుగుపడి క్రమంగా బరువు తగ్గుతారు. లవంగం తిన్న తరువాత గోరువెచ్చని నీరు తాగితే మంచి ఫలితాలుంటాయి.

ప్రస్తుతం ఇమ్యూనిటీ అనేది చాలా అవసరంగా మారింది. లేకపోతే వివిధ రకాల సీజనల్ వ్యాదులు ఇట్టే చుట్టుముడు తున్నాయి. ఇమ్యూనిటీని పటిష్టం చేయడంలో

లవంగం అద్భుతంగా ఉపయోగ పడుతుంది. లవంగం తినడం వల్ల శరీరంలోని విషపదార్ధాలు బయటకు తొలగిపోతాయి. దాంతో రక్తం శుద్ధి చెంది శరీరంలో వైట్ బ్లడ్‌సెల్స్ నిర్మాణం సాధ్యమౌతుంది. అంతేకాకుండా లవంగంలో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సి పుష్కలంగా ఉన్నం దున ఇమ్యూనిటీ బూస్టర్‌గా పనిచేస్తుంది.

రోజూ పరగడుపున లవంగం తీసుకుంటే జీర్ణక్రియ మెరుగుపడటమే కాకుండా జీర్ణక్రియకు సంబంధిత చాలా సమస్యలు దూరమౌతాయి. ఒకవేళ మీకు గ్యాస్, అజీర్ణం సమస్యలుంటే పరగడుపున లవంగం తినడంతో ఆ సమస్యల్నించి ఉపశమనం పొందవచ్చు. మరో ప్రధానమైన సమస్య పంటి నొప్పి. లవంగంతో ఈ సమస్య నుంచి వేగంగా ఉపశమనం పొందవచ్చు. ఈ విధానం అనాదిగా అమల్లో ఉన్నదే. పంటి నొప్పి తీవ్రంగా ఉన్నప్పుడు 1-2 లవంగాలను పంటి కింద నొక్కిపెట్టి ఉంచుకోవాలి. లేదా లవంగం నూనె కూడా రాసుకోవచ్చు. ఇలా చేయడం వల్ల పంటి నొప్పి నుంచి చాలా వేగంగా రిలీఫ్ లభిస్తుంది.

# ఆర్మీ రిక్రూట్ మెంట్ ర్యాలీకి పక్కా ఏర్పాట్లు చేయాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో ఈ నెల 23 నుంచి సెప్టెంబర్ 5వ తేదీ వరకు జరగనున్న ఆర్మీ రిక్రూట్ మెంట్ ర్యాలీకి పక్కా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఆర్మీ రిక్రూట్ మెంట్ ర్యాలీకి సంబంధించి ఆర్మీ, జిల్లా అధికారులతో సమన్వయ సమావేశాన్ని మంగళవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక అక్కయ్య పాలెం వద్ద గల పోర్ట్ ట్రస్ట్ డైమండ్ జూబ్లీ స్టేడియంలో ఆగష్టు 23 నుంచి వచ్చే నెల 5వ తేది వరకు ఆర్మీ రిక్రూట్ మెంట్ ర్యాలీ జరగనుందని తెలిపారు.ఇందులో రాష్ట్రంలోని 13 జిల్లాలకు చెందిన 8వేల మంది యువత పాల్గొననున్నారని, ర్యాలీ సాఫీగా జరిగేందుకు జిల్లా అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమం ఏర్పాట్ల పర్యవేక్షణ, సమన్వయం కోసం సెట్విన్ సీఈఓ డి.కీర్తి, డీఎస్డిఓ జూన్ గ్యాలియేట్ నోడల్ అధికారులుగా నియమించినట్లు చెప్పారు.ర్యాలీ జరిగే సమయంలో స్టేడియం వద్ద తాగునీరు, పారిశుధ్యం, లైటింగ్, మొబైల్ టాయిలెట్స్, డస్ట్ బిన్స్ వంటి ఏర్పాట్లు చేయాలని జీవిఎంసి కమిషనర్ ను కోరారు. ఆర్మీ అధికారులు, జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకునేందుకు ఒక సీనియర్ అధికారిని నియమించాలని ఆదేశించారు. అలాగే అభ్యర్థులు వేచి ఉండేందుకు 3 హాళ్ళు, రిజిస్ట్రేషన్, వైద్య పరీక్షలు నిర్వహించుకునేందుకు వీలుగా ఆరు హాళ్లను, అవసరమైన ఫర్నిచర్, పెడస్టల్ ఫ్యాన్స్, జీసెబీ, సీసీ టీవిలను కూడా జీవిఎంసి కమిషనర్ ఏర్పాటుచేయాలని పేర్కొన్నారు. ఆర్మీ అధికారులు, జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకునేలా ఒక సీనియర్ అధికారిని నియమించాలని, వేదిక వద్ద పటిష్ట బందోబస్తు, ట్రాఫిక్ మళ్లింపు వంటి చర్యలు చేపట్టాలని డీసీపిని కలెక్టర్ ఆదేశించారు. అభ్యర్థుల రెసిడెన్సీ, నేటివిటి సర్టిఫికేట్లను పరిశీలించేందుకు ఉప తహసీల్దార్లు, సీనియర్ అసిస్టెంట్లు, రెవిన్యూ ఇన్ స్పెక్టర్లను నియమించాలని విశాఖ, భీమిలి ఆర్డిఓలను ఆదేశించారు.వేదిక వద్ద బారికేడింగ్, ట్రాక్, ఎంక్లోజర్స్, ర్యాలీకి అవసరమైన స్టాండులను ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బి ఎస్ఈని కలెక్టర్ ఆదేశించారు. వైద్య బృందాలను, రెండు అంబులెన్సులను, అవసరమైన వైద్యులు, సిబ్బంది,మందులతో పాటు దగ్గరలో ఆసుపత్రి ఉండేలా ఏర్పాట్లు చేయాలని డిఎంహెచ్ఓకు తెలిపారు. ర్యాలీకు సంబంధించి విస్తృత ప్రచారం చేపట్టాలని, పీఏ సిస్టమ్ వద్ద సిబ్బందిని ఉంచాలని సమాచారం శాఖ డీడీని కలెక్టర్ ఆదేశించారు. అనౌన్స్ మెంట్ వద్ద హిందీ, ఇంగ్లీష్, తెలుగు బాషా పరిజ్ఞానం కలిగిన 4గురు ఉపాధ్యాయులను నియమించాలని డీఈఓ ను కోరారు. ఆర్మీ అధికారుల సమన్వయంతో రన్నింగ్ ట్రాక్ మార్కింగ్ కొరకు అవసరమైన కోచ్‌లని ఏర్పాటు చేయాలని డీఎస్డిఓ ను ఆదేశించారు. వేదిక వద్ద అగ్నిమాపక యంత్రాలను, సిబ్బందిని ఏర్పాటు చేయాలని డీఎఫ్ఓకు తెలిపారు. ర్యాలీ సమయంలో ఆర్మీ అధికారులు,బృందాలు తిరిగేందుకు వీలుగా అవసరమైన వాహనాలను ఏర్పాటుచేయాలని డీటిసిని ఆదేశించారు. ఆర్మీ పర్సనల్స్ ఉండేందుకు వీలుగా వసతి ఏర్పాటు చేయాలని డీవైఓను, వేదిక వద్ద ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని, రెండు జనరేటర్లను సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ ఈపిడిసిఎల్ ఎస్ఈని ఆదేశించారు. హైస్పీడ్ ఇంటర్నెట్, ప్రింటర్లు, ల్యాప్టాపులు, కంప్యూటర్లు ఇతరత్రా ఏర్పాట్లుచేయాలని డీఐఓకు సూచించారు.

అల్పాహారం, భోజన ఏర్పాట్లను డిఎస్ఓ చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఆర్మీ రిక్రూట్ మెంట్ ర్యాలీ ఏర్పాట్ల కొరకు అవసరమైన నిధులను దాతలు, ఎన్జిఓలు, పారిశ్రామిక వేత్తల నుంచి సిఎస్ఆర్ నిధులను సేకరించాలని కలెక్టర్ డీఐసి జీఎం, ఇన్ స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈలకు తెలిపారు. ప్రతి అధికారికి అప్పగించిన విధులను బాధ్యతగా వ్యవహరించి ర్యాలీని జయప్రదం చేయాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ సమావేశంలో ఆర్మీ రిక్రూట్ మెంట్ అధికారి మేజర్ శశాంక్, జీవీఎంసీ కమిషనర్ పి.సంపత్ కుమార్, డీసీపీ వి.అజిత, డీఆర్వో కె.మోహన్ కుమార్, ఆర్డీవో హుస్సేన్ సాహెబ్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దొండపర్తి లో కొలువుదీరనున్న "గణనాథుడు"



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నగరంలో 27వార్డు దొండపర్తిలో శ్రీ వరసిద్ధి వినాయక పూజ పందిరి రాట మహోత్సవంలో మాజీ ఎమ్మెల్యే, దక్షిణ నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రతి ఏటా భారీ గణనాథుడు ఇక్కడి కొలువుదీరనున్నారు. 6వ వార్షికోత్సవం పురస్కరించుకొని బుధవారం ఉదయం కమిటీ ఆహ్వానం మేరకు వాసుపల్లి గణేష్ కుమార్ తో కలిసి కమిటీ సభ్యులు, స్థానికులు పందిరి రాట వేశారు. ప్రపంచవ్యాప్తంగా పూజింపబడే ప్రథమ గణపతికి ఇక్కడి దొండపర్తి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా పూజలు జరుగుతాయి అన్నారు. ఈ ఏడాది కూడా ఎటువంటి ఆటంకాలు తలెత్తకుండా వినాయక చవితి వేడుకలు వైభవంగా జరగాలని ఆకాంక్షించారు. వినాయక ఉత్సవాలు భారీగా నిర్వహిస్తూ భక్తిని పెంపొందిస్తున్న కమిటీ సభ్యులందరినీ అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ సెల్ చైర్మన్ జాన్ వెస్లీ, వైసిపి 27 వార్డ్ అధ్యక్షుడు సర్వేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు గుర్తింపు కార్డుల నిరాకరణ చెల్లదు

## అక్రిడిటేషన్ రూల్స్‌లో కొంతభాగాన్ని కొట్టేసిన హైకోర్టు



చిన్న పత్రికల్లో పనిచేసే జిల్లా, నియోజకవర్గ స్థాయి జర్నలిస్టులకు మీడియా అక్రిడిటేషన్ (ప్రభుత్వ గుర్తింపు కార్డు) ఇవ్వకుండా దూరం పెట్టడం చెల్లదని హైకోర్టు స్పష్టం చేసింది. ఈ మేరకు తెలంగాణ మీడియా అక్రిడిటేషన్ రూల్స్ - 2016లోని షెడ్యూల్ 'ఈ' ని కొట్టేస్తూ తాజాగా తీర్పు ఇచ్చింది. చిన్న వార్తాపత్రికలను నాలుగు విభాగాలుగా విభజించడం చెల్లదని పేర్కొంది. 2016లో జీవో 239 ద్వారా అప్పటి ప్రభుత్వం పెట్టిన నిబంధనలను సవాల్ చేస్తూ మహబూబ్‌నగర్‌కు చెందిన తాటికొండ కృష్ణ తదితరులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

ఈ పిటిషన్‌పై చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ జే శ్రీనివాసరావు ధర్మాసనం విచారణ చేపట్టింది. వాదనలు నమోదు చేసుకున్న ధర్మాసనం.. 'చిన్నపత్రికల్లో పనిచేసే జర్నలిస్టులను ఏ,బీ,సీ,డీ కేటగిరీలుగా ఎందుకు విభజించారో సరైన వివరణ లేదు. తగిన వివరణ, సమర్థన లేకుండా మిగతావారితో సమానంగా గుర్తింపు కార్డులు ఇవ్వకపోవడం చెల్లదు. రెండు నెలల్లో పారదర్శక, హేతుబద్ధమైన ప్రాతిపదికన మార్గదర్శకాలు రూపొందించాలి' అని ఆదేశించింది.

# వీసీ దృష్టికి రహదారి సమస్య తీసుకు వెళ్లిన విద్యార్థి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్ర విశ్వవిద్యాలయం న్యాయ కళాశాల విద్యార్థి కె.సోమ శేఖర్ ఏ.యూ ఇన్చార్జి వీసి ఆచార్య జి.శశిభూషణరావుకు ఈమెయిల్ ద్వారా ఒక సమస్యను తీసుకువెళ్లారు. న్యాయవిద్యార్థుల నివాసముండే హాస్టల్ పక్కనే భూగర్భ పారిశుధ్య వ్యవస్థ కోసం రహదారిని తవ్వారు కానీ, పనులు పూర్తయిన తర్వాత అక్కడ రహదారి నిర్మాణం పూర్తి చేయలేదని తెలిపారు. దీంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని ఆ లేఖలో విద్యార్థి వివరించారు.

విద్యార్థి చెప్పిన సమస్యపై వెంటనే స్పందించిన వీసీ ఆచార్య జి. శశిభూషణ్ రావు ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. వెంటనే రహదారికి ఏర్పడిన గుంతను పూడ్చారు. స్పందించి రహదారిని బాగు చేయడం పట్ల న్యాయ విద్యార్థి ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఉద్యోగుల, విద్యార్థుల భద్రతకు ప్రాధాన్య తీస్తూ ఈ పనిని సత్వరం పూర్తి చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలుపుతూ విద్యార్థి మరొక లేఖను రాశారు.

# ఎలక్ట్రోలైట్స్ డ్రింక్ 'అడ్వాన్జ్ కేర్' ప్రారంభం

## హైడ్రేషన్, శక్తి, రోగ నిరోధక శక్తే లక్ష్యం




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** హైడ్రేషన్, శక్తి, రోగ నిరోధక శక్తే లక్ష్యంగా ఓఆర్ఎస్ఎల్ ఆధ్వర్యంలో సరికొత్త ఎలక్ట్రోలైట్స్ డ్రింక్ 'అడ్వాన్జ్ కేర్' ప్రారంభమైంది. ఇది శరీరంలోని రోగనిరోధక వ్యవస్థకు మద్దతు ఇవ్వనుంది. హైడ్రేషన్ అవసరాలను తీర్చడంలో సహాయపడుతుంది. సరైన మొత్తంలో చక్కెర, ఎలక్ట్రోలైట్స్, జింక్, సెలీనియం వంటి రోగనిరోధక పోషకాల ప్రత్యేకమైన మిశ్రమంతో రూపొందించబడింది. బలహీనమైన రోగనిరోధక శక్తి ఉన్న వ్యక్తులను రికవరీకి చేస్తుంది. ఓఆర్ఎస్ఎల్ ఇమ్యూనిటీం అనేది బలహీనమైన రోగనిరోధక శక్తి ఉన్న అన్ని వయసుల వారికి అనుకూలంగా ఉంటుంది.

ఈ సందర్భంగా మెడికల్ సేఫ్టీ సైన్సెస్ హెడ్ - ఇండియా డాక్టర్ ప్రీతి ఠాకోర్ మాట్లాడుతూ ఈ డ్రింక్ డీహైడ్రేషన్ నుంచి త్వరగా కోలుకోవడానికి ఉపయోగపడుతుం దని తెలిపారు. సైన్స్ మద్దతుతో అత్యు త్తమ రుచితో పాటు కీలక పోషకాలతో రూపొందించారని తెలిపారు. ప్రతి ఉత్పత్తి వేగవంతమైన రికవరీకి తోడ్ప డేందుకు వివిధ రకాల హైడ్రేషన్ అవసరాలు తీర్చనుందన్నారు. ఓఆర్ఎస్ఎల్ ఇమ్యూనిటీం ఎలక్ట్రోలైట్స్, ఇమ్యునో న్యూట్రి యెంట్‌లతో సరైన హైడ్రేషన్ అందిస్తుందని తెలిపారు. రోగనిరోధక వ్యవస్థకు మద్దతుగా ఉంటాయన్నారు. సూక్ష్మజీవులు, వ్యాధులకు వ్యతిరేకంగా మన శరీరంలో మొదటి రక్షణ శ్రేణి ఇదన్నారు.

ఈ సందర్భంగా సీనియర్ గ్యాస్ట్రోఇంటెస్టినల్, జనరల్ సర్జన్ కేర్ హాస్పిటల్ - ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ డాక్టర్ బీ.రవీందర్ రెడ్డి మాట్లాడుతూ శరీరంలో ఎలక్ట్రోలైట్‌లతో పాటు ద్రవాల లోపం ఉన్నప్పుడు డీహైడ్రేషన్ ఏర్పడే పరిస్థితి ఉంటుందన్నారు. హైడ్రేషన్ కోసం సాధారణంగా నీరు ఇస్తారన్నారు. శరీరంలో ద్రవ సమతుల్యతను కాపాడుకోవడానికి నీరు మాత్రమే సరిపోదన్నారు. అనారోగ్యం సమయంలో శక్తి సరిపోదని, దీంతో శక్తి అవసరం అవుతుందన్నారు. ద్రవాలు, ఎలెక్ట్రోలైట్స్, ఎనర్జీ (ఎఫ్ఈఈ) రీప్లెనిష్మెంట్ నాన్-డైరియాల్ అనారోగ్యాలలో లోపాలను పరిష్కరించడానికి అవసరమన్నారు.

భారతీయులు తక్కువ రోగ నిరోధక ప్రతిస్పందనను కలిగి ఉన్నారన్నారు. డీహైడ్రేషన్తో బాధపడుతున్న రోగులు రోగ నిరోధక శక్తిని పెంచవచ్చన్నారు. మధుమేహం, రక్తపోటు మొదలైన కొన్ని వ్యాధులు ఒత్తిడి, ఆందోళన, నిద్ర లేకపోవడం మొదలైన జీవనశైలి సమస్యలు రోగనిరోధక వ్యవస్థను ప్రతికూలంగా ప్రభావితం చేస్తాయన్నారు.

# ఎయూ మహిళా విభాగంతో ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఎంఒయు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖపట్నం చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ మహిళా విభాగం, ఆంధ్ర యూనివర్శిటీ ఇన్క్యుబేషన్ కౌన్సిల్ (3 వ హబ్) మరియు విశాఖపట్నంతో ఒక వ్యూహాత్మక అవగాహన ఒప్పందం (ఎం ఒ యు) కుదుర్చుకున్నారు. ఈ వ్యూహాత్మక సహకారం విశాఖపట్నం మరియు పరిసర ప్రాంతాల్లోని మహిళలను స్వయం అభివృద్ధి, స్వయం ఆధారితత మరియు ఆర్థిక స్వతంత్రత సాధించడానికి ప్రోత్సాహమే లక్ష్యంగా నిర్ణయించుకున్నారు. ఈ అవగాహన ఒప్పందం ద్వారా, మరియు విశాఖపట్నం మహిళా నేతృత్వంలోని స్టార్టప్లు మరియు ఇప్పటికే వున్న వ్యాపారాలను గుర్తించి, వారిని వివిధ దశల ఇన్క్యుబేషన్ ద్వాకా సంపూర్ణ మద్దతు అందించడం కోసం కలిసి పనిచేస్తాయి.

ప్రారంభ దశలో, మహిళా విభాగ సభ్యులచే నడపబడుతున్న కొన్ని వ్యాపారాలను సలహాలు మరియు వ్యాపార ఆడిట్ చేయడం కోసం పైలట్ ప్రోగ్రామ్ ప్రారంభించబడుతుంది. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి వ్యాపారానికి వ్యక్తిగత మార్గదర్శనం మరియు మద్దతు అందించబడుతుంది, దీని ద్వారా వారు తక్షణ మరియు దీర్ఘకాల ప్రయోజనాలను సాధించగలరు. ఈ పైలట్ ప్రోగ్రామ్ ఉచితంగా నిర్వహించబడుతుంది.

అధ్యక్షురాలు సంధ్యా గోడె మరియు ది విశాఖపట్నానికి వారి మద్దతు ఇచ్చినందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియ జేసారు. ఈ పైలట్ ప్రోగ్రామ్ వల్ల మహిళా విభాగం-సభ్యులు మాత్రమే కాకుండా యూత్ విభాగం మరియు నగరంలోని అనేక సంస్థలకు లబ్ధి చేకూరుతుందని ఆమె ఆశించారు. ఈ అవగాహన ఒప్పందం పై సంతకం చేసిన వారు విశాఖపట్నం అధ్యక్షుడు శ్రీ రవి ఈశ్వరపు. మేనేజర్ డా. దివాకర్ వడపల్లి, అధ్యక్షురాలు సంధ్య గోడె. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ నవరం (ది విశాఖపట్నం) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, మహిళా విభాగం వైస్ ప్రెసిడెంట్ అనిలా నార్ల సెక్రటరీ పర్వీన్ హెరీసేన్, ట్రెజరర్ వాణి కంచర్ల సమావేశానికి అధ్యక్షత వహించారు. సంతకాలు తర్వాత, రవి ఈశ్వరపు గారితో నిర్వహించిన ప్రశ్నోత్తర సమావేశంలో మహిళా విభాగ సభ్యులు చురుకుగా పాల్గొన్నారు, వారి ఔత్సాహికత మరియు అభివృద్ధి పట్ల వారిలో ఉత్సాహం ప్రదర్శించారు.

# "ప్రజాస్వామ్యమా! అపహాస్యమా"!

ప్రజాస్వామ్యంలో నాయకుడనే వాడు ప్రజల మధ్య నుంచి ఉద్భవించాలి, ప్రజల సాధక బాధ కాలు తెలిసి నాయకత్వ లక్షణాలు కలిగి ఉండాలి. కానీ నేటి నాయకులు ప్రసార సాధనాల ద్వారా వెలుగులోకి వస్తున్నారు.

పర నింద, విమర్శలు, ఆరోపణలే వారి నిత్య కృత్యం. సమాజ సేవకు దూరం. మీడియాను లోబరచుకుని, ప్రలోభ పెట్టి రాజకీయాలలో కాలిడి రాణిస్తారు, రాటుతేలుతారు. ప్రసార సాధనాలు కూడా వారికే పెద్ద పీట వేస్తాయి.

తెల్లారి లేచే సరికి దిన పత్రికలలో టీవీ చానెల్స్ కి పరిమితమై, ప్రత్యక్ష మై, పేరు కోసం పబ్లిసిటీ కోసం పరితపిస్తారు. రాజకీయ పార్టీలు కూడా ఇలాంటి వారికే పెద్ద పీట వేసి ప్రోత్సహించడం నేడు సర్వ సామాన్యం.

రోడ్ సైడ్ ఫాస్ట్ ఫుడ్ లాంటి నాయకులు వీరుఅని అనవచ్చు నిస్సేదేహంగా. చదువు, సంస్కారంతో పని లేదు. కొందరు దందా గిరి చేసి పైకొస్తారు.

డబ్బు, దర్పం వెనుక ఇద్దరు, ముగ్గురు మంది మార్బలం, ఒక పెద్ద వాహనం ఉంటే చాలు, అవే వీరి అర్హతలు. చుట్టూ ఉన్న అమాయక యువతను జనాన్ని ఆకర్షించే విధంగా వీరి హావ భావాలు ఉంటాయి.

నేటి నాయకులలో చాలా మంది నిన్నటి వీధి రౌడీలే. అందుకే మన శాసన సభలు ఇలాంటి వారి ప్రవేశం తో, నిండు దుశ్శాసన సభలు గా మారుతున్నాయి. ఇలాంటి వారే మన పాలకులు కావడం మన దౌర్భాగ్యం.

ఇది ఇలా ఉంటే ఇక ఆర్థిక నేరస్థులకు కొదవ లేదు, మన నేటి ప్రజాస్వామ్యంలో. ఎమ్మెల్సీ, రాజ్య సభ సభ్యులుగా రంగ ప్రవేశం, చివరకు మంత్రి పదవులు వీరికే, కారణం పార్టీలను ఆర్థికంగా ఆదుకునే వారు వీరు కాబట్టే.

ప్రజాస్వామ్యం అంటే ఇదే గా మరి. నారాయణ లాంటి నిజమైన కమ్యూనిస్టు ఉద్యమాలు చేస్తూ ఎటువంటి పదవులకు నోచుకోక చరిత్ర లో మిగిలి పోవడం మామూలే. ప్రజాస్వామ్యం అపహాస్యం కాక మరేమంటాం!



డా. నండూరి రామక్రిష్ణ

# ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కలిసిన గణబాబు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కలిసి గతంలో వెంకటాపురం ఎల్.జి. పాలిమర్స్ యొక్క గ్యాస్ లీక్ సంఘటనలో , దుర్ఘటన జరిగిన రోజు ఆందోళన చేసిన గ్రామ పెద్దల పై, ప్రతిపక్ష పార్టీలు నాయకుల పై మరియు బాధిత కుటుంబ సభ్యుల పై గత ప్రభుత్వం లో అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేసిన విషయాన్ని ప్రస్తావించి వారిపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని కోరిన విశాఖ ఎమ్మెల్యే గణబాబు.

# ఇలాంటి కామాంధులను కఠినంగా శిక్షించాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విజయవాడ నుంచి విశాఖపట్నం ప్రయాణం చేస్తున్నటువంటి రైల్లో 2 గంటల సమయంలో గాఢ నిద్రలో ఉన్న విద్యార్థినిపై చేతులతో ప్రవేట్ పార్ట్స్ పైన టచ్ చేస్తున్నా వెంటనే ఆ విద్యార్థి మేలుకోవతో అతన్ని పట్టుకోవడానికి ప్రయత్నిస్తుండగా అతను పారిపోవడం జరిగింది .వెంటనే ఆ కంపార్ట్మెంట్లో ఉన్నటువంటి ఏఐఎస్ఎఫ్ నాయకులు వెంటనే అలెర్ట్ అయ్యి అతని పట్టుకోవడం జరిగింది.

రైల్వే శాఖ సిబ్బంది రైల్వేలో ప్రయాణిస్తున్నటువంటి ప్యాసింజర్ దగ్గర టికెట్లు చెక్ చేయడంలో ఉన్న శ్రద్ధ ప్రయాణికులకు భద్రత కల్పించడంలో పూర్తిగా విఫలం చెందుతున్నారు.

బాలికలకు అడుగడుగున సమస్యలు ఎదుర్కొంటూనే ఉన్నారు ఇది రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు ఇది చాలా సిగ్గుచేటు.



ఏఐఎస్ఎఫ్ నాయకులు దగ్గరుండి మరి విశాఖపట్నంలో ఉదయం ఐదున్నర గంటలకు రైల్వే పోలీసులకు పట్టించి .ఆ విద్యార్థి దగ్గర నుంచి కేసు నమోదు చేయించడం జరిగింది.

# ప్రభుత్వ లక్ష్యాన్ని దెబ్బతీస్తున్న రైతు బజార్ల నిర్వహణ



**మచిలీపట్టణం, (ఆర్ఎన్ఐ):** ఉమ్మడిరాష్ట్రంలో నాటి ప్రభుత్వం ఉన్నత ఆశయంతో ఏర్పాటు చేసిన రైతు బజార్ల యొక్క ప్రధాన లక్ష్యం రైతులకు తమ పండించిన కూర కాయలను గిట్టుబాటు ధరకు నేరుగా రైతు బజార్ల ద్వారా అమ్ముకుని లాభదాయకమైన ధరను పొందేలా చూడటం తోపాటు, వినియోగదారులకు కూడా నాణ్యమైన మరియు తాజా కూరగాయలను సరసమైన ధరలకు అందించడమే ప్రధాన ఉద్దేశ్యంతో రైతుబజార్లకు రూపకల్పన జరిగింది.

1996 లో ఈ పథకం ప్రవేశపెట్టి కేవలం సొంత కూరకాయ తోటలున్న రైతులకు మాత్రమే ఆయా రైతు బజార్ల లో స్థానిక విఆర్ఓ పరిశీలించి రికమెండ్ చెస్తేనే రైతుబజార్లో ఒక స్టాల్ కేటాయించటం జరిగేది. ఆ రైతు పండించిన కూరలు మాత్రమే ఆయా స్థాళ్ళలో అమ్మాలి. పైగా ఒక కొనుగోలుదారికి ఒక రకం కూరలు 5 కే జి లు మాత్రమే అమ్మాల్సి వుంది. రైతు బజార్లకు సమీపంలో లేదా రోడ్ల ప్రక్కల బయటి వ్యక్తులు ఎవరూ కూడా కూరలు అమ్మకాలు చెయ్యకూడదనే నిభందన మొదట్లో కచ్చితంగా అమలు చేశారు.అయితే రానురాను ఆ నిబంధనలకు నీళ్ళోదిలారు.సమీపంలోనే భారీగా ప్రయివేట్ వర్తకులు దుకాణాలు తెరచారు,పైగా తెల్లవారుజ్ఞామునే రైతుబజారికి రైతులు తెచ్చిన తాజాకూరకాయలు గంపగుత్తగా రైతులు తెచ్చినవి తెచ్చినట్లే ఈ ప్రయివేట్ వర్తకులు కొనేసి బయట వారి వారి షాపుల్లో రెండు,మూడు రెట్లకు కిలో కూరలు అధిక ధరలకు అమ్ముతున్నారు.

ఫలితంగా వినియోగదారులకు తక్కువ ధరకు గాని, తాజా కూరలు గాని దొరకటం దుర్లభం అవుతోందని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. వడలిపోయిన కూరలు, పగిలి పోయిన బంగాళ దుంపలు నాణ్యత లేని కూరలను కొనుగోలుచెయ్యటం తప్పని సరవుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు . దీనితో ఏళ్ళ తరబడి ఒకేచోట వుండే రైతుబజార్ల ఎస్టేట్అధికారులు, ఉద్యోగులు రైతులతోను, బయటి వ్యాపారలతో కుమ్మక్కయ్ ప్రభుత్వ ఆశయంకి తీవ్రంగా గండిపడి కొడుతూ అక్రమంగా ఆర్జనకు అలవాటు పడటమే కారణంగా చెబుతున్నారు.

ఒకవేళ రైతుజార్లో తాజా కూరలు దొరికితే వాటికి బయట మార్కెట్లో డిమండ్ లేక పోవటమే అని వినియోగదారులు ఆరోపిస్తున్నారు.

రాష్టంలో ప్రస్తుతం 96 రైతుబజార్లు తాత్కాలీక, సెమీ పర్మినెంట్ వి పని చేస్తున్నాయి.వీటిలో ఎలాంటి సేవా ఛార్జీలు, మార్కెట్ రుసుము వసూలు చెయ్యటం జరగదు. కూరల తొటల పెంపకం దార్లు లేదా రైతుల కమిటీలే ఏరోజుకు అరోజు రైతు బజార్లో విక్రయ ధరను నిర్ణయిస్థాయి.

ప్రతి జిల్లాలోని రైతు బజార్లను ఆయా జిల్లాల జాయింట్ కలెక్టర్లు కో ఆర్డినేటింగ్ అధికారిగా వ్యవహరిస్తారు.రైతు బజార్ల ముఖ్య కార్యనిర్వహణ అధికారి రాష్ట్ర స్థాయిలో పర్యవేక్షంచి సమన్వయం చేసి నియంత్రిస్తారు.

రైతు బజార్లు రైతులు, వినియోగదారుల మధ్య ప్రత్యక్ష ఇంటర్ఫేస్ ను అందించి, మధ్యవర్తులను తొలగించటమే లక్ష్యం.

దర్శలు నియంత్రిచేందుకు చర్యలతో పాటు రైతులు తమ ఉత్పత్తులు రైతు బజార్లకు తెచ్చేందుకు తొలినాళ్ళల్లో ఆర్ టి సి బస్ లను కూడా అవసరాన్ని బట్టి నడిపే ఏర్పాట్లు చేశాసారు కూడా.


ఒక రైతు బజార్

అటు రైతులకి గిట్టుబాటు ధరణు ఇటు కొనుగోలుదార్లకు తాజా కూరకాయలు అందించేందుకు ఏర్పాటు చేసిన పలు రైతు బజార్లలో తాజా కూర కాయలు అంతంతమాత్రమే!

పగిలిన బంగాళ దుంపలు, వడలిన కూర కాయలు.

అసలు ఏ కూరలు పండిస్తే ఆమేరకు రైతు బజార్లో రైతుకి షాపు కేటాయిస్తారు. కాని ప్రతి షాపులో ఇక్కడెక్కడా పండని ముల్లంగి, బీట్రూట్, క్యారెట్ లాంటివికూడా అమ్ముతున్నారంటే వాళ్ళు రైతులా లేక వ్యాపారులా అని సందేహాన్ని పలువురు వెలుబుచ్చుతున్నారు.

కాగా రైతు బజారుకు వచ్చిన కూరలు వచ్చినట్లే తెల్లవారు ఝామున బయటి వర్తకులు కొనుకెళ్లి పోతారని, ఫలితంగా నిలువ కూరలే వినియోగదారులు కొనుక్కోవలసి వస్తోందని ఆరోపిస్తున్నారు. అజమాయిషీ లేకపోవటం వలెనే ఇది అని పేర్కొంటున్నారు.

వుదాహరణకు మచిలీపట్టణం రైతు బజార్లో ఇదే తంతు తమ కళ్ళ ముందే జరుగుతోందని ఉదయపు నడకోసం తెల్లవారు ఝాము వెళ్లి రైతు బజారుకెళ్లే ప్రత్యక్ష సాక్షులు పేర్కొనతున్నారు.ఇకనైనా దీర్ఘ కాలం ఒకే చోట వుంది ఇలాంటి చర్యలకు ప్రోత్సాహం ఇచ్చే వారిని బదిలి చేసి, ఆకస్మిక దాడులు జరిపి తెల్లవారుఝమున బయటి వ్యాపారులు రాకుండా నిరోధించాలని పలువురు వినియోగదారులు కోరుతున్నారు.

# వైజాగ్ స్కూల్ ఛాంపియన్స్ అభినందనీయం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రముఖ అంతర్జాతయ ఈవెంట్ దర్శకులు వీరుమామ, వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్, ఎస్ ఎస్ ఎల్ ఎస్ క్రియేషన్స్ అచ్చుత రావు , రెసో వైజాగ్ చేస్తున్న అతి పెద్ద స్కూల్ ఛాంపియన్స్ ఈవెంట్, ప్రతి విద్యార్థి కి ఎంతో అవసరమని జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ అన్నారు. ఇలాంటి ఈవెంట్స్ మంచి స్ఫూర్తినిస్తాయని అభినందనలు తెలిపారు. ఎల్ కే జీ నుండి 12 వ తరగతి చదువుతున్న పిల్లలకు జరుగుతున్న ఈ మెగా ఈవెంట్ లో డ్రాయింగ్( స్వచ్ భారత్), టాప్ స్పీకర్, పాప్, ఫోక్ సింగింగ్, వెస్టర్న డ్యాన్స్, రైమ్స్, క్రియేటివ్ డ్రెస్ లాంటి విభాగాలలో జరుగుతున్న ఈ ఈవెంట్ , ఆడిషన్స్ ఆగస్టు 17,18 న జరగనున్నాయి అని, మెగా ఫైనల్ సెప్టెంబర్ 1 న పోర్ట్ స్టేడియం విశ్వనాథ్ కన్వెన్షన్ లో జరగనుందని మరిన్ని వివరాలకు 7989860680 లో సంప్రదించవలసిందిగా వీరు మామ తెలిపారు.

# తల్లిపాలు పిల్లలకు సంజీవని




**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** తల్లి పాలు సంజీవని వంటివని, పుట్టిన వెంటనే పిల్లలకు తల్లిపాలు అందించాలని శాసనసభ్యులు బోనెల విజయ చంద్ర తెలిపారు. బుధవారం గిరిమిత్ర సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రపంచ తల్లిపాలు వారోత్సవాలు కార్య క్రమంలో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ బిడ్డపుట్టిన గంటలోపుల తల్లి పాలు త్రాగిం చాలని, ఆపాలలో బిడ్డకు కావలసిన పోషకాలు ఉంటా యని, ఆ పాలు త్రాగిన పిల్లలలో వ్యాధినిరోధకశక్తి ఎక్కు వగా ఉంటుందన్నారు.మనదేశంలో ఆసుపత్రి ప్రసవాలలో నలభై శాతం మందికి మాత్రమే పుట్టిన వెంటనే తల్లిపాలు పడుతున్నారని, ఈ విషయంలో తల్లులకు అవగాహన కల్పించవలసిన అవసరం ఉందని తెలిపారు. బిడ్డపుట్టిన ఆరు నెలలువరకు మెదడు పెరుగుదల ఉంటుందని, ఆసమయంలో తల్లిపాలు చాలా అవసరమని, నేటి బాలలే రేపటి పౌరులుగా ఎదుగుతారని,ఆరోగ్య వంతమైన పౌరులుగా ఎదుగుటకు తల్లిపాలు చాలా అవసరమని తెలిపారు. అంగన్ వాడి కార్యకర్తలు ప్రతి బిడ్డకు తల్లేనని, వారు పిల్లలకు కావలసిన పౌష్టికాహారం సక్రమంగా అందించాలని, తల్లులకు అవగాహన కల్పిం చాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తల్లిపాల ప్రచారంతో పాటు, బాల్యవివాహాలు చేయడం వలన నష్టాలు, 100 రోజుల ప్రణాళిక,మానవ అక్రమరవాణా, మహిళలపై అఘాయిత్యాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఎం.శోభారాణి, మహిళా శిశు సాధికారిత అధికారిని ఎం ఎం రాణి, ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ అధికారి బి. శ్రీనివాసరావు, మెడికల్ ఆఫీసరు వై. విజయమోహన్, మండల విద్యాశాఖాధికారి కె. ప్రసాదరావు, హెడ్ కానిస్టేబుల్ లావణ్య, అంగన్ వాడి సూపర్వైజర్లు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 198 బెటాలియన్ 17వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** 198 బెటాలియన్ CRPF యొక్క అధికారులు మరియు సిబ్బంది విశాఖపట్నంలో 198 బెటాలియన్ CRPF యొక్క 17వ ఆవిర్భావ దినోత్సవాన్ని విశాఖపట్నంలో సీ షోర్ NMC అధికారుల సహకారంతో సహకారంతో స్వచ్ఛ్ భారత్ అభియాన్ నిర్వహించడం ద్వారా సహృదయత మరియు సేవా స్ఫూర్తిని ప్రదర్శించారు. ANHO/CVO మరియు హిమ శైలజ, వార్డ్ శానిటేషన్ %డ% ఎన్విరాన్మెంటల్ సెక్రటరీ) రాజేష్ పాండే, కమాండెంట్ ఆదేశాల మేరకు. స్వచ్ఛ్ భారత్ అభియాన్ అండ్ ప్లాంటేషన్ డ్రైవ్ పర్యావరణ సంక్షేమ కార్యక్రమంలో పాల్గొనడానికి సిబ్బంది, పాఠశాల పిల్లలు మరియు ప్రజలను ప్రేరేపించింది. డిప్యూటీ కమాండెంట్ (బెటాలియన్లో ప్లాంటేషన్ నోడల్ ఆఫీసర్) భగత్ సింగ్, 198 మంది బెటాలియన్ సిబ్బంది ఈ ఏడాది 2024లో 10,000 మొక్కలు నాటేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారని, "పర్యావరణాన్ని కాపాడండి" అనే నినాదాన్ని లేవనెత్తడం ద్వారా శ్రీమతి పిఎల్విఎస్ రావు బివికె హైస్కూల్లోని పిల్లలు, సిబ్బంది మరియు జవాన్లను చైతన్యపరిచారు. మొక్కలు నాటారు. శ్రీమతి KVD మాధురి, ప్రధానోపా ధ్యాయుడు P.L.V.S రావు B.V.K హైస్కూల్, సూర్యనారాయణ, సంజయ్ నగర్, కాలనీ, విశాఖపట్నం ప్లాంటేషన్ కార్యక్రమంలో పాల్గొని, సిఆర్పిఎఫ్ 198 బెటాలియన్, CRPF సిబ్బంది ఆంధ్రప్రదేశ్లోని వామపక్ష తీవ్రవాదం మరియు నక్సల్ ప్రభావిత ప్రాంతాలలో శాంతి మరియు భద్రతల వాతావరణాన్ని నెలకొల్పడానికి కఠినమైన విధులను నిర్వర్తించడమే కాకుండా ప్రకృతి యోధులుగా ప్రకృతిని పోషించడం కూడా చేస్తున్నారని సెకండ్ ఇన్ కమాండ్ పి.కిషోర్ తెలిపారు. సైనిక్ సమ్మేళన్ సందర్భంగా అనీష్ దయాల్, DG, CRPF మరియు సీనియర్ ఆఫీసర్ తరపున జవాన్లకు శు భాకాంక్షలు, సిబ్బంది మరియు వారి కుటుంబాల సభ్యులు ప్రదర్శించిన పాటలు మరియు నృత్య ప్రదర్శనలతో కూడిన క్రీడలు, గాలాలు సాంస్కృతిక సాయంత్రం ఆనందించారు. వేడుకలను డిప్యూటీ కమాండెంట్ మరియు వనజీవ్ సుబేదార్ మేజర్ గజేంద్ర సింగ్ భాటి సమన్వయం చేశారు. అల్లూరి సీతారాంరాజు జిల్లాలోని ఎల్డబ్ల్యుఇ ఏరియాలో మోహరించిన కంపెనీల అధికారులు మరియు సిబ్బందితో రైజింగ్ డే కార్యక్రమంలో ఎండీ రాజి, సెకండ్-ఇన్-కమాండ్ , డా. టి.బాలాజీ పాల్గొన్నారు. అధికారులు, సిబ్బంది, కుటుంబాలు మరియు ఇతర పిల్లలు పాల్గొన్న "బారా ఖానా"తో వేడుకలు ముగిశాయి.

# అమ్మ ప్రేమకు సంకెళ్లు.....!

అరుదైన వరం ఆడ దానికే పుట్టిన వెంటనే అమ్మా అనకపోయినా చిన్నారి ఏడుపులో ఆలపించే పిలుపునర్థం చేసుకునే కన్న తల్లి.

చేతులతో తణువుకుంటూ అమ్మా అనే ముద్దు పలుకులు పలికే చిన్నారులను చూసి ఆనందోత్సవంలొ పొంగిపోయే కన్నతల్లి!

ఊహల్లో ఉహించుకునే రూపం జ్ఞానం వస్తేనే కనిపించే అమ్మ అవతారం.

నవమాసాలు మోసి జీవితాంతం ప్రేమ పంచినా అమ్మ అనే ఉన్నత సృష్టిని అర్ధం చేసుకొని నవతరం !

ఆడ జన్మకు దేవుడిచ్చిన ఒక అరుదైన వరం..

ఇలాంటి వరంవేరెవ్వరికి దక్కనిదే! అలాంటి అవకాశాన్ని అవసరానికి వాడుకొని ముసలి తనంలొ తల్లిని దూరం చేసేది కూడ ఆడదే.

అలాంటి జన్మ ఈ జన్మలో దక్కినా మరో జన్మలో దక్కుతుందో లేదో.... అది గుర్తించక ఆడవాళ్లే జన్మనిచ్చిన తల్లులని తరిమి చేరుస్తున్న చెరశాల లాంటి వృద్ధాశ్రమంలొ పడేసి వేస్తున్న సంకెళ్లు. అమ్మ ప్రేమకు సంకెళ్లు!

మలి జీవితంలో నోచుకోని సంసార సంతోషాలు. ఇది ఏనాటి పాపమో తెలియని తల్లి తల్లడిల్లిపోయినా పట్టించుకోని ఈ తరం పిల్లలు.....? ఒక భావనకు మరో ఆలోచన.

కొలచిన రామ జగన్నాథ్
విశాఖపట్నం
06.08.2024

# 'జ్ఞాపకాల పరిమళాలు'

## రచన : ద్విభాష్యం రాజేశ్వరరావు

'అన్నదాతా!.... సుఖీభవ!!'
-'భారతరత్న' ఎంఎస్ స్వామినాథన్.
1999 వ సంవత్సరం.

రాష్ట్ర కాలుష్య నియంత్రణా మండలి, విశాఖపట్నం జోనల్ ఆఫీస్ వారి ఆధ్వర్యంలోబీ 'తూర్పు కనుమలను రక్షించండి' ('సేవ్ ఈస్ట్రన్ ఘాట్స్') అంశంతో విశాఖ పోర్టు స్టేడియం హాలులో'ఒకరోజు సెమినార్' నిర్వహించబడింది. దేశం నలుమూలల నుండి పదుల సంఖ్యలో పర్యావరణవేత్తలు, శాస్త్రవేత్తలు హాజరై, భారీ ఎత్తున జరిగిన ఆ సెమినార్ కు అప్పటి 'పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్' మెంబర్ సెక్రెటరీ శ్రీ తిష్యా చటర్జీ అధ్యక్షత వహించగా అప్పటి ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ సి రంగరాజన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కీలకోపన్యాసం ఇవ్వడానికి విశిష్ట అతిధిగా ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త శ్రీ ఎం ఎస్ స్వామినాథన్ విశాఖపట్నంలో తొమ్మిది గంటల ఫ్లైట్ దిగి, పది గంటలకు నేరుగా సభాప్రాంగణానికి వచ్చారు. అయన ఆ ముందు రోజు కొన్ని ముఖ్య విషయాల మీద ఫిలిప్పీన్స్ ప్రభుత్వంతో కొన్ని ఒడంబడికలు కుదుర్చుకొని, ఆ డాక్యుమెంట్లు గల బ్రీఫ్ కేస్ తో మద్రాసు వచ్చి, అక్కడనుండి ఫ్లైట్ మారి నేరుగా విశాఖ చేరుకున్నట్టు చెప్పారు.

అప్పటికే పర్యావరణ పరిరక్షణ సమితి వ్యవస్థాపక కార్యదర్శిగా నేను కొన్ని పర్యావరణ కార్యక్రమాలు 'పొల్యూషన్ కంట్రోల్ బోర్డు' వారితో కలిసి సంయుక్తంగా నిర్వహించి ఉండటం వలన నన్ను బాగా ఎరిగిన మెంబర్ సెక్రెటరీ చటర్జీ గారు నన్ను పిలిచి, శ్రీ స్వామినాథన్ గారిని ఫ్లైట్ ఎక్కించే వరకు ఆయనకు సంబంధించిన బాధ్యతలు అన్నీ చూసుకోమని చెప్పారు. తర్వాత నన్ను స్వామినాథన్ గారికి పరిచయం చేస్తూ, "ఈయన కోరమండల్ ఫెర్టిలైజర్స్ కంపెనీలో మేనేజర్ గా పనిచేస్తున్నారు. మీకు ఏ సహాయం కావలసినా ఈయనకు చెప్పండి! ఈయన మీతోనే ఉంటారు!"అన్నారు. స్వామినాథన్ గారు హాలులో మొదటి వరుసలో కూర్చుని తన పక్కనే నన్ను కూర్చోబెట్టుకుని ఆయన చేతిలోని బ్రీఫ్ కేసు నాకు అందిస్తూ, "ఇందులో చాలా ముఖ్యమైన డాక్యుమెంట్లు ఉన్నాయి! ఇది పట్టుకుని మీరు ఇక్కడే కూర్చోండి! నేను స్టేజి మీదకి వెళ్లి నా ఉపన్యాసం అయిపోయిన తర్వాత వెంటనే దిగి వచ్చేస్తాను! రెండు గంటల ఫ్లైట్ కి నేను చెన్నై వెళ్ళిపోవాలి!"అని చెప్పారు. తర్వాత నా ఉద్యోగం, కుటుంబ వివరాలు అడిగి తెలుసుకున్నారు.

అంతలోనే గవర్నర్ రంగరాజన్ గారు సభలోకి ప్రవేశించి నేరుగా వచ్చి స్వామినాథన్ గారికి నమస్కరించారు. వారిద్దరి మధ్యా కొంతసేపు ముచ్చట్లు అయ్యాక," ఈయన నా వైజాగ్ ఫ్రెండ్ మిస్టర్ రావ్!"అంటూ రంగరాజన్ గారికి నన్ను పరిచయం చేశారు. నేను తడబడుతూ రంగరాజన్ గారికి వినయంగా నమస్కరించాను. నన్ను 'ఫ్రెండ్' అంటూ పరిచయం చేసిన స్వామినాథన్ గారి సౌజన్యతకు, సంస్కారానికి నాకు కొంతసేపు నోట మాట రాలేదు! తర్వాత మూడు నిమిషాల్లోనే సభా ప్రారంభం జరిగి, ఆయన స్టేజి మీదకు వెళ్ళిపోయారు.

పన్నెండు గంటలకల్లా అయన కీలకోపన్యాసం ముగించి, తాను తొందరగా వెళ్ళిపోతున్నందుకు అందరికీ క్షమాపణలు చెప్పి స్టేజి దిగి కిందకు వచ్చేశారు! ఇద్దరం కలిసి బయలుదేరి పావు తక్కువ ఒంటిగంట కల్లా ఎయిర్పోర్టుకు చేరుకున్నాం. సరిగ్గా ఒంటిగంటన్నరకి, 'కొన్ని సాంకేతిక కారణాల వలన రెండుగంటల విమానం రద్దయిందనీ, ఈ ప్రయాణికులు అందరినీ సాయంకాలం ఏడు గంటల విమానంలో మద్రాసు పంపుతామని' చావుకబురు చల్లగా అనౌన్స్ చేశారు! 'కిమ్ కర్తవ్యం?'అన్నట్లుగా స్వామినాథన్ గారు నా వంక చూశారు. "సార్! మా కోరమండల్ కంపెనీ గెస్ట్ హౌస్ కి వెళ్లి పోదామా? లేకపోతే మా ఇంటికి వచ్చేస్తారా?" అంటూ ఆయనను అడిగాను. ఆయన చిరునవ్వుతో ఎంతో ఆప్యాయంగా నా వంక చూస్తూ "మీ ఇంటికి వెళ్ళిపోదాం పదండి!"అన్నారు.

మా ఇంటికి వచ్చి, ఎటువంటి భేషజాలు లేకుండా టమాటా రసం తయారు చేయమని మా ఆవిడని అడిగి మరీ చేయించుకుని, మధ్యాహ్నం మా ఇంట్లో భోజనం చేసి హాయిగా రెండు గంటలసేపు విశ్రమించారు. సాయంకాలం ఐదున్నరకు విమానాశ్రయానికి బయలుదేరే ముందు, మొత్తం భారతదేశానికే అన్నదాత అయిన ఆ మహనీయుడు, మా ఆవిడని,' సీతమ్మా! అన్నదాతా!.... సుఖీభవ!!" అంటూ ఆశీర్వదించారు.

ఆయన మద్రాసు చేరుకున్న మరునాడు మా కంపెనీ జనరల్ మేనేజర్ కి ఓ ఉత్తరం రాశారు."నేను నిన్న విశాఖపట్నంలో ఉన్నటువంటి సమయంలో మీ కంపెనీ ఉద్యోగి మిస్టర్ రాజేశ్వర రావు నా యెడల చూపించిన అభిమానం, ఆదరణ, గౌరవం మర్చిపోలేనిది! ఆ కుర్రాడికి నా 'బ్లెస్సింగ్స్' మీ ద్వారా అంద జేస్తున్నాను!" అని దాని సారాంశం. అదిగో అదీ! శ్రీ స్వామినాథన్ గారి మహోన్నత సంస్కారం!! మా జనరల్ మేనేజర్, నన్ను వారి ఛాంబర్ కి పిలిపించి, ఆ ఉత్తరం నాకు చూపించి నన్ను అభినందిస్తే, ఆవేళ ఎంతో ఆనందమయింది నాకు!

మంకొంబు సాంబశివన్ స్వామినాథన్ గారు 1925 ఆగస్టు ఏడో తేదీన తంజావూర్ జిల్లా కుంభకోణంలో జన్మించారు. ఈయన తండ్రి గారు ఎం కె సాంబశివన్ చాలా పేరుగాంచిన సర్జన్! తల్లి పార్వతి తంగమ్మాళ్. తన 11 సంవత్సరాల వయసులో తండ్రి చనిపోతే చిన్నాన్న వద్ద పెరిగారు. వీరిది వ్యవసాయ కుటుంబం. 1943లో బెంగాల్ కరువు యొక్క ప్రభావాలను, బియ్యం కొరతను చూసినప్పుడు ఆయన భారతదేశానికి తగినంత ఆహారం అందేలా, తన జీవితాన్ని అంకితం చేయాలని నిర్ణయించుకున్నారు!

వ్యవసాయ శాస్త్రంలో డిగ్రీ పూర్తి అయిన తర్వాత 1947లో మొక్కల పెంపకం పై అధ్యయనం చేసేందుకు న్యూఢిల్లీలోని రీసెర్చ్ ఇన్స్టిట్యూట్లో జాయిన్ అయ్యారు. 1949లో 'సైటో జెనిటిక్స్' లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ డిగ్రీ పొందారు. అయితే విచిత్రంగా కొన్ని ఒత్తిళ్ల మధ్యలో సివిల్ సర్వీసెస్ పరీక్షలు రాసి ఇండియన్ పోలీస్ సర్వీస్ కి ఎంపికయ్యారు! కానీ అదే సమయంలో నెదర్లాండ్స్ లో జన్యు శాస్త్రంలో 'యునెస్కో ఫెలోషిప్' రూపంలో వ్యవసాయ రంగంలో ఆయనకు అవకాశం ఏర్పడింది. దాంతో ఆయన నెదర్లాండ్స్ వెళ్లి ఎనిమిది నెలలపాటు యునెస్కో ఫెలో గా ఉన్నారు. 1952 నాటికి కేంబ్రిడ్జి స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ యూనివర్సిటీ లో డాక్టరేట్ పొందారు. తర్వాత కొంతకాలం అమెరికాలో రకరకాల పరిశోధనలలో కాలం గడిపి 1954 ప్రారంభంలో భారతదేశానికి తిరిగి వచ్చి న్యూఢిల్లీలోని ఇండియన్ అగ్రికల్చర్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ లో అసిస్టెంట్ గా చేరారు. తర్వాత రోజుల్లో పలు రకాల ప్రయోగాల ద్వారా అధిక దిగుబడి ఇచ్చే గోధుమ విత్తనాలను తయారు చేసి తద్వారా పంట పెంపుదలకు హరిత విప్లవానికి నాంది పలికారు. నోబెల్ బహుమతి పొందిన 'నార్మన్ బోర్లాగ్' వంటి వారి సహకారంతో స్వామినాథన్ వ్యవసాయ రంగానికి అందించిన సేవల వలన 1971 నాటికి భారతదేశం ఆహార ఉత్పత్తిలో స్వయం సమృద్ధి అయినట్లుగా ప్రకటించుకుంది!

1972లో స్వామినాథన్ ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చర్ రీసెర్చ్ 'డైరెక్టర్ జనరల్' గా నియమితులయ్యారు. తర్వాత రకరకాల గౌరవ హెూదాల్లో భారతదేశంలో పనిచేసి 1982లో ఫిలిప్పీన్స్ లోని ఇంటర్నేషనల్ రైస్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ కి మొదటి 'డైరెక్టర్ జనరల్' గా నియమితులయ్యారు. 1987లో ఆయనకి మొట్టమొదటి 'ప్రపంచ ఆహార బహుమతి' లభించింది!ఆ ధనాన్ని స్వామినాథన్ రీసెర్చ్ ఫౌండేషన్ ఏర్పాటు చేయడానికి ఉపయోగించారు ఆయన. తన 82వ ఏట అబ్దుల్ కలాం గారిచే రాజ్యసభకు నామినేట్ చేయబడ్డారు. వ్యవసాయ రంగంలో తన పరిశోధనలతో భారతదేశాన్ని తిండి గింజల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి వైపు నడిపించిన శ్రీ స్వామినాథన్ మన దేశానికి అన్నదాతగా కీర్తించబడ్డారు.

మహోన్నత పురుషుడైన శ్రీ స్వామినాథన్ తన 98వ యేట, 28 సెప్టెంబర్ 2023న చెన్నైలోని తన స్వగృహంలో మరణించారు. వారి సేవలకు గాను భారత ప్రభుత్వం ఈ ఏడాది వారికి 'భారతరత్న' ఇచ్చి తనను తాను గౌరవించుకుంది.

# टूटा १४० करोड़ भारतीयों का दिल

## विनेश फोगाट फाइनल मुकाबले से पहले ही हुई अयोग्य

पेरिस : पेरिस ओलंपिक से 140 करोड़ भारतीयों के लिए बुरी खबर आई है। भारत की स्टार पहलवान विनेश फोगाट 50 किलोग्राम महिला वर्ग की रेसलिंग के फाइनल से बाहर हो गई हैं। फोगाट को ओवरवेट होने की वजह से डिसक्वालीफाई किया गया है। भारतीय कुश्ती और देश के लिए यह एक बड़ा झटका है, क्योंकि विनेश फोगाट स्वर्ण पदक जीतने के बेहद करीब थीं।

भारतीय ओलंपिक संघ ने कहा, भारतीय दल महिला कुश्ती 50 कि.ग्रा. वर्ग से विनेश फोगाट के अयोग्य घोषित किए जाने की खबर आपसे साझा करता है। रात भर टीम द्वारा किए गए बेहत. रीन प्रयासों के बावजूद, आज सुबह उनका वजन 50 किग्रा से कुछ ग्राम अधिक था। इस समय दल द्वारा कोई और टिप्पणी नहीं की जाएगी। भारतीय दल आपसे विनेश की निजता का सम्मान करने का अनुरोध करता है। वह मौजूदा प्रतियोगिताओं पर ध्यान केंद्रित करना चाहेगी।

इसके अलावा, भारतीय पहलवान को यूडब्ल्यूडब्ल्यू नियमों के अनुसार अंतिम स्थान दिया जाएगा। मंगलवार को विनेश ओलंपिक खेलों के फाइनल में पहुंचने वाली पहली भारतीय महिला पहलवान बन गईं, जब उन्होंने सेमीफाइनल में क्यूबा की युस्नेलिस गुजमैन को 5–0 से हराया।

उन्होंने अपने अभियान की शुरुआत दुनिया की नंबर–1, जापान की चार बार की विश्व चौंपियन और टोक्यो ओलंपिक की स्वर्ण पदक विजेता युई सुसाकी को हराकर की, जो पहलवान के रूप में अपने पूरे करियर में 95 अंतरराष्ट्रीय मैचों में अपराजित रहीं। इसके बाद विनेश ने दिन के अपने दूसरे मुकाबले में यूक्रेन की ओक्साना वासिलीवना लिवाच को 7–5 से हराकर अपने पहले सेमीफाइनल में प्रवेश किया।

48 कि.ग्रा. में पूर्व विश्व नंबर 1 विनेश अपने तीसरे ओलंपिक में भाग ले रही थीं। वह चोट के कारण 2016 रियो ओलंपिक में पदक से चूक गईं। वह टोक्यो ओलंपिक में 53 कि.ग्रा. क्वार्टर



फाइनल में वेनेसा कलादजिंस्काया से हार गईं। विनेश राष्ट्रमंडल और एशियाई खेलों में स्वर्ण जीतने वाली पहली भारतीय महिला भी हैं।

**विनेशफ्फोगाट हुईं बेहोश, पीएम मोदी ने पेरिस लगाया फोन**

पेरिस ओलंपिक से एक और बुरी खबर आई है। खबर यह है कि विनेश फोगाट अयोग्य घोषित होने के बाद बेहोश हो गई हैं। उन्हें अस्पताल में भर्ती कराया गया है। विनेश की तबीयत खराब होने के बाद उन्हें अस्पताल में भर्ती कराया गया है। विनेश से मिलने के लिए आईओए अध्यक्ष पीटी ऊषा पहुंची हैं। विनेश के बेहोश होने के बाद भारतीय खेमे में हडकंप मच गया। खबरो के मुताबिक विनेश फोगाट का वजन रात में बढ़ गया था। वजन घटाने के लिए विनेश फोगाट ने रात भर मेहनत की। उन्होंने साइक्लिंग और स्किपिंग की। इस कोशिश में वह ठीक से सोई भी नहीं। इसके बावजूद जब वजन किया गया तो 100 ग्राम ज्यादा निकला। सूत्रों के मुताबिक, पीएम मोदी ने आईओए अध्यक्ष पीटी उषा से बात की और उनसे विनेश के मुद्दे पर भारत के पास मौजूद विकल्पों के बारे में जानकारी मांगी। उन्होंने विनेश के मामले में मदद के लिए सभी विकल्पों का पता लगाने के लिए कहा। उन्होंने पीटी उषा से यह भी आग्रह किया कि अगर इससे विनेश को मदद मिलती है तो वह अपनी अयोग्यता के संबंध में कड़ा विरोध दर्ज कराएं।

# गृह मंत्री अनिता से सुनीता रेड्डी की भेंट



अमरावती : वाईएस विवेकानंद रेड्डी की बेटी सुनीता ने आंध्र प्रदेश के गृहमंत्री अनिता से अपना पिता की हत्या के मामले के बारे में बताया। विवेकानंद की हत्या के बाद का मामला गृह मंत्री के ध्यान में लाया गया कि पिछली सरकार में स्थानीय पुलिस हथियारों के साथ खड़ी थी। उन्होंने उनके खिलाफ कार्रवाई की जाएगी। मंत्री अनिता ने कहा कि मामले की जांच सीबीआई कर रही है। इसलिए सरकार की जिम्मेदारी होती है। उन्होंने कहा कि सरकार दो आरोपियों को सजा दिलाने के लिए पूरी ईमानदारी से काम कर रही है और दोषियों को सजा दिलाएगा।

# वैजाग स्कूल चौंपियंस को बधाई



जिलाधिकारी हरेंधिरा प्रसाद ने कहा कि प्रसिद्ध अंतरराष्ट्रीय इवेंट डायरेक्टर वीरू मामा, वंडर बुक ऑफ रिकॉर्ड्स, एसएसएलएस क्रिएशन्स औचथा राव, रेसो वैजाग का सबसे बड़ा स्कूल चौंपियन इवेंट हर छात्र के लिए जरूरी है। उन्होंने कहा कि ऐसे आयोजन प्रेरणा का अच्छा स्रोत हैं। एलकेजी से 12वीं कक्षा तक पढ़ने वाले बच्चों के लिए इस मेगा इवेंट में 17 और 18 अगस्त को ड्राइंग (स्वच्छ भारत), टॉप स्पीकर, पॉप, फोक सिंगिंग, वेस्टर्न डांस, राइम्स, क्रिएटिव ड्रेस जैसी कैटेगरी में ऑडिशन होंगे बताया कि मेगा फाइनल एक सितंबर को पोर्ट स्टेडियम विश्वनाथ कन्वेंशन में होगा अधिक जानकारी के लिए 7989860680 पर संपर्क करें।

# जन सेना पार्टी पार्टी में और भी लोग शामिल होंगें

वाईसीपी नगर सेवक, पूर्व नगर सेवक, विशाखापट्टणम के प्रमुख नेता जो जनसेना में शामिल हुए'। जन सेना पार्टी के नेता और उपमुख्यमंत्री श्री पवन कल्याण को दुपट्टा पहनाकर पार्टी में शामिल होने के लिए आमंत्रित किया गया। जन सेना विशाखापट्टणम के अध्यक्ष, दक्षिण विधायक श्री वंशी कृष्ण श्रीनिवास के नेतृत्व में भारी भागीदारी। वाईसीपी मेरा निजी दुश्मन नहीं है। सभी को मिलकर काम करना होगा। विशाखापट्टणम में और अधिक खय्यामन्ना वंशी के साथ वाईसीपी खाली हो रही है। जनसेना पार्टी के केंद्रीय कार्यालय में दक्षिण निर्वाचन क्षेत्र के विधायक श्री वंशी कृष्ण श्रीनिवास, जनसेना पार्टी के अध्यक्ष, विशाखापट्टणम शहर के नेतृत्व में, जनसेना पार्टी के मुख्यमंत्री और उपमुख्यमंत्री की उपस्थिति में राज्य में श्री पवन कल्याण बड़ी संख्या में विशाखा वाईसीपी से जनसेना पार्टी में शामिल हुए। पार्टी में शामिल होने वालों का चीफ ऑफ ऑनर श्री पवन कल्याण ने स्कार्फ पहनाकर स्वागत किया। इस मौके पर पवन कल्याण ने विशाखापट्टणम शहर के कई पहलुओं का जिक्र किया। उन्होंने कहा कि विशाखापट्टणम में रियल एस्टेट की कई समस्याएं हैं और आइए हम सब मिलकर उन्हें हल करने के लिए लड़ें। विधायक वंशी कृष्ण श्रीनिवास ने कहा कि आने वाले दिनों में और भी लोग पार्टी में शामिल होंगे।




# आंध्र प्रदेश मंत्रिमंडल बैठक में कई आम मुद्दों पर चर्चा



अमरावती : आंध्र प्रदेश के मुख्यमंत्री चंद्रबाबू नायडू की अध्यक्षता में मंत्रिमंडल की बैठक हुई है। मंत्रिमंडल द्वारा कई चीजों पर मोहर लगेगी। स्थानीय निकायों और सहकारी समितियां के चुनाव 3 बच्चे होने पर चुनाव लड़ने के लिए योग्यता का नियम खत्म होने की संभावना है। बैठक में इस विषय पर भी चर्चा हो रही है वाईएसआर कांग्रेस पार्टी शासन काल में मछुआरों को नुकसान पहुंचाने के लिए लेंगे सरकारी आदेश 217 को रद्द करने और उत्पाद विभाग में अनियमित को लेकर चर्चाचल हुई है। मंत्रिमंडल में माओवादियों पर लगे प्रतिबंध की अवधि को बढ़ाने की संभावना है।

## तेलुगु एमप्री. दिल्ली में सम्मानित किया गया

राष्ट्रीय राजधानी नई दिल्ली में 1935 में स्थापित आंध्रा एसोसिएशन का जन्मदिन बुधवार को है। 07.08.2024 को तेलुगु राज्यों के सांसदों को सम्मानित किया गया। आयोजकों ने कहा कि एन.जी. रंगा, काशी नाधुनी नागेश्वर राव और वी.वी. गिरी जैसे प्रसिद्ध स्वतंत्रता सेनानियों द्वारा स्थापित आंध्र एसोसिएशन को एरम नायडू और डॉ. एम. वी. वी. एस. मूर्ति ने प्रोत्साहित किया था। इस मौके पर सांसद विशाखा ने कहा कि यह सराहनीय है कि नई दिल्ली में केंद्र सरकार की विभिन्न सेवाओं में काम करने वाले और विभिन्न क्षेत्रों के तेलुगु लोग एक मंच पर आए और सहयोग किया। एम. श्रीभारत ने कहा कि वह एसोसिएशन के सदस्यों के अनुरोध के अनुसार सहयोग करेंगे।



# दोंडापर्थी में मापा जाएगा गणनाथ



पंदिरि राटा महोत्सव में वासुपल्ली गणेश कुमार

पूर्व विधायक और दक्षिण निर्वाचन क्षेत्र के वाईसीपी समन्वयक वासुपल्ली गणेश कुमार शहर के 27वें वार्ड डोंडापर्थी में श्री वरसिद्धि विनायक पूजा पंदिरि राटा महोत्सव में मुख्य अतिथि के रूप में उपस्थित थे। हर साल यहां भारी भीड़ उमड़ती है। छठी वर्षगांठ मनाने के लिए बुधवार सुबह समिति के निमंत्रण पर वासुपल्ली गणेश कुमार सहित समिति के सदस्यों और स्थानीय लोगों ने शामियाना लगाया। उन्होंने कहा कि पूरी दुनिया में पूजे जाने वाले प्रथम गणपति की यहां दोंडापर्थी समिति के सदस्यों के नेतृत्व में भव्य रूप से पूजा की जायेगी। आशा है कि इस वर्ष भी विनायक चविथि समारोह बिना किसी बाधा के भव्य तरीके से आयोजित किया जाएगा। उन्होंने विनायक महोत्सव को भव्य पैमाने पर आयोजित करने और भक्तिभाव बढ़ाने के लिए समिति के सभी सदस्यों को बधाई दी। इस कार्यक्रम में राज्य ईसाई अल्पसंख्यक सेल के अध्यक्ष जॉन वेस्ले, वाईसीपी 27 वार्ड अध्यक्ष सर्वेश्वर रेड्डी और अन्य ने भाग लिया।

# तिरूपति के सांसद गुरुमूर्ति ने केंद्रीय मंत्री नितिन गडकरी से की मुलाकात’







इंटर मॉडल बस स्टेशन का काम शुरू हो इसका ध्यान रखें सर मालूम हो कि नेशनल हाईवे लॉजिस्टिक्स मैनेजमेंट लिमिटेड द्वारा 500 करोड़ रुपये के फंड से तिरूपति बस टर्मिनल को विश्व स्तरीय सुविधाओं से युक्त इंटर–मॉडल बस स्टेशन के रूप में विकसित किया जाएगा। इससे पहले, डिजाइन के आदान–प्रदान और परियोजना के काम में तेजी लाने के लिए तिरूपति के सांसद ने कई बार केंद्रीय मंत्री गडकरी और संबंधित विभागों के अधिकारियों से मुलाकात की थी। सांसद ने कहा कि इस परियोजना को लेकर पूर्व मुख्यमंत्री वाईएस जगनमोहन रेड्डी ने केंद्रीय मंत्रालय से भी चर्चा की थी, लेकिन टेंडर मंगाने और शुरू करने से पहले ही चुनाव संहिता आ जाने से प्रक्रिया रुक गयी। इसी सिलसिले में तिरूपति के सांसद डॉ. ने बुधवार को दिल्ली में केंद्रीय सड़क एवं परिवहन मंत्री नितिन गडकरी से दोबारा मुलाकात की. गुरुमूर्ति से मुलाकात हुई. इस मौके पर उन्होंने काम जल्द शुरू करने के लिए कदम उठाने को कहा. सांसद ने याद दिलाया कि गडकरी ने अपनी तिरूपति यात्रा के दौरान घोषणा की थी कि यह परियोजना जल्द ही शुरू होगी। सांसद ने बताया कि उन्होंने केंद्रीय मंत्री से इस महत्वपूर्ण

# స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసిపి తమ సత్తా చాటాలి





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు తగినంత బలం లేకపోయినా తెలుగుదేశం పార్టీ జడ్పిటిసి ఎంపిటిసి లను ప్రలోభపెట్టి ఎన్నికల్లో గెలిచేందుకు ప్రయత్నం చేస్తుందని స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ ఆరోపించారు. బుధవారం స్థానిక రింగ్ రోడ్డులో ఉన్న వైసిపి కార్యాలయంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో మొత్తం ఓట్లు 858 ఉండగా అందులో 600 పైచిలుకు ఓట్లు వైసిపికి ఉన్నాయని 200 పైగా తెలుగుదేశం పార్టీకి ఓట్లు ఉన్నాయన్నారు. 400 ఓట్లు మెజార్టీతో తాము సునాయాసంగా విజయం సాధిస్తామన్నారు. అయితే జిమ్మిక్కులు చేయడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఘనుడని అక్రమార్గంలో విజయం సాధించాలని వ్యూహాలు పొందుతున్నారని ఆయన విమర్శించారు. గతంలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ కంటే తమకు 50 ఓట్లు తక్కువ ఉండగా స్వచ్ఛందంగా ఎన్నికల నుండి తప్పుకున్నామన్నారు. 61 రోజుల చంద్రబాబు పాలనలో ఎమ్మెల్సీ ఎన్నికలు రావడం వైసీపీకి మంచి అవకాశం అని ఎన్నికల్లో విజయం సాధించి ప్రపంచానికి వైసీపీ సత్తా చాటి చెప్పాలని జడ్పిటిసి లను ఎంపీటీసీ లను కార్పొరేటర్లను ఆయన కోరారు. తమ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డికి చంద్రబాబులా జిమ్మిక్కులు చేయడం తెలియవని విలువలతో కూడిన రాజకీయాలు మాత్రమే చేస్తారని ఆయన అన్నారు. మాజీ మంత్రి కురసా కన్నబాబు మాట్లాడుతూ జరుగనున్న ఎన్నికల్లో సమర్థుడైన వైసీపీ అభ్యర్థి మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ విజయానికి వైసీపీ స్థానిక సంస్థల ఓటర్లు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. సంపద సృష్టిస్తానని చంద్రబాబు చేతులెత్తేసారని ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తానని ప్రజలను నమ్మించి మోసం చేశారని విమర్శించారు. ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేయడంలో మాట తప్పని మనిషి జగన్మోహన్ రెడ్డి మాత్రమే అన్నారు. ఈ ఎన్నికల్లో ఓట్ల బలం లేని తెలుగుదేశం పార్టీ ఏ ధైర్యంతో పోటీ చేస్తుందో ప్రజలు కూడా గమనిస్తున్నారన్నారు. మాజీ ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు మాట్లాడుతూ బొత్స సత్యనారాయణ ను పార్టీ ఏకగ్రీవంగా ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఖరారు చేసిందన్నారు. శాసనమండలిలో రాష్ట్రంలో అధికార పార్టీ అరాచకాలు చర్చించడానికి అపార అనుభవం గల బొత్స సత్యనారాయణ ను గెలిపించుకోవాలని అన్నారు సామాన్య కార్యకర్తకు సైతం నేనున్నాను అని భరోసా ఇచ్చే నాయకుడు బొత్స మాత్రమేనని అన్నారు. అనకాపల్లి నియోజకవర్గం ఇంచార్జ్ మలసాల భరత్ కుమార్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి బొత్స సత్యనారాయణ గెలిపించి పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డికి బహుమతిగా ఇవ్వాలని అన్నారు. ఈనెల 30వ తేదీన జరిగే ఎన్నికల్లో విజయ ఢంకా మోగించేందుకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని అభ్యర్థించారు. వైసిపి అనకాపల్లి పట్టణ శాఖ అధ్యక్షుడు మదపాటి జానకిరామరాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్, మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, మాజీ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బి వి సత్యవతి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రలోభాలకు తలొగ్గకుండా వైసిపి ఓటర్లు పార్టీ విజయానికి తోడ్పడాలని కోరారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు దంతులూరి దిలీప్ కుమార్, మల్ల బుల్లిబాబు గొర్లి సూరిబాబు దంతులూరి శ్రీధర్ రాజు, కలగా గున్నయ్య నాయుడు, గొల్లవిల్లి శ్రీనివాసరావు, కొణతాల మురళీకృష్ణ, పార్టీ జడ్పిటిసిలు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# చేనేత కళాకారులకు జిల్లా కలెక్టర్ ఆత్మీయ సత్కారం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాకు చెందిన చేనేత కళాకారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆత్మీయంగా సత్కరించారు. చేనేత కళకారులు ఎ. అప్పల సూర్య రావు, ఎన్. బోగేశ్వరరావు, కె. చినబాబు చేనేత, జౌళి శాఖ అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ ను తన ఛాంబర్లో బుధవారం ఉదయం మర్యాదపూర్వకంగా కలవగా.. కలెక్టర్ వారికి చేనేత దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. వారిని గౌరవిస్తూ దుశ్శాలువాలతో సత్కరించారు. జ్ఞాపికలను బహుకరించారు. ఈ క్రమంలో కళాకారులు కూడా కలెక్టర్ కు కృతజ్ఞత తెలుపుతూ చేనేత వస్త్రాలను అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో చేనేత, జౌళి శాఖ ఏడీ వి. పద్మ, డెవలప్మెంట్ ఆఫీసర్ సునీల్ కుమార్ బుడితి, కళాకారులు పాల్గొన్నారు.

**కలెక్టరేట్ ప్రాంగణంలో ఆప్కో స్టాల్**

ప్రజలకు, ఉద్యోగులకు అవగాహన కల్పించేందుకు, వారికి అందుబాటులోకి తెచ్చేందుకు వీలుగా కలెక్టరేట్ ప్రాంగణంలో ఆప్కో ఆధ్వర్యంలో చేనేత వస్త్రాల ప్రదర్శన, విక్రయాల కొరకు ప్రత్యేక స్టాల్ ను ఏర్పాటు చేసినట్లు ఈ సందర్భంగా చేనేత జౌళి శాఖ ఏడీ తెలిపారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# మండల, డివిజన్ స్థాయిలో గ్రీవెన్స్



**విజయనగరం:** ఇకనుంచి అన్ని తాశిల్దార్ కార్యాలయాల్లో, రెవెన్యూ డివిజన్ స్థాయిలో గ్రీవెన్స్ నిర్వహించి, ప్రజలనుంచి వినతులను స్వీకరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆదేశించారు. వచ్చిన వినతులను వెంట వెంటనే పరిశీలించి, నిర్ణీత గడువులోపల వీలైనంత త్వరగా వాటిని పరిష్కరించాలని సూచించారు. పరిష్కరించలేని వాటిని, అందుకు కారణాలను సవివరంగా ఫిర్యాదుదారునికి తెలియజేయాలని కలెక్టర్ సూచించారు.

ఆర్డిఓలు, తాశిల్దార్లు తదితర రెవెన్యూ అధికారులతో కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అంబేద్కర్ బుధవారం సమావేశాన్ని నిర్వహించారు. జిల్లాలోని రెవెన్యూశాఖలో ఉద్యోగుల సంఖ్య, ఖాళీలు, ప్రజా సమస్యల పరిష్కార వేదిక, అస్సైన్‌మెంట్ భూములు, 22-ఏ, హౌస్ సైట్స్, ఎలినేషన్, వెబ్‌ల్యాండ్ మ్యుటేషన్స్, ల్యాండ్ కన్వర్షన్, కౌలు గుర్తింపు కార్డులు, కుల ధృవీకరణ పత్రాలు, రేషన్ డిపోలు, కుల వివాదాలు, రెవెన్యూ రికవరీ యాక్ట్, నీటిపన్ను వసూలు, వివిధ కోర్టుల్లో పెండింగ్ కేసులు, రెవెన్యూ భవనాల స్థితిగతులు, ఇసుక విక్రయాలు, ఇనాం భూముల వివాదాలు తదితర అంశాలపై జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్‌తో కలిసి కలెక్టర్ సమీక్షించారు. ఆయా విషయాలకు సంబంధించిన అంశాలను డిఆర్ఓ ఎస్డి అనిత పవర్ పాయింట్ ద్వారా వివరించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రీవెన్స్‌కు వస్తున్న వినతుల్లో రెవెన్యూకు సంబంధించినవే ఎక్కువగా ఉన్నాయని అన్నారు. తాశిల్దార్లు, ఆర్డిఓలు క్రియాశీలంగా వ్యవహరించి, తమ స్థాయిలోనే వీలైనంత త్వరగా వాటిని పరిష్కరించాలని సూచించారు. దీనికోసం తమ కార్యాలయాల్లో గ్రీవెన్స్ నిర్వహించాలని ఆదేశించారు. నిబంధనలకు లోబడి, చట్ట ప్రకారం వాటిని నిర్ణీత గడువులోగా పూర్తిస్థాయిలో పరిష్కరించాలని, లేని పక్షంలో వివరంగా, స్పష్టంగా ఫిర్యాదు దారునికి తెలియజేయాలని సూచించారు. వచ్చిన ఫిర్యాదుపై ఏదో ఒక స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలన్నారు. గృహ నిర్మాణం కోసం ఇప్పటి వరకు సేకరించిన భూముల వివరాలు, రూపొందించిన లేఅవుట్లు, పంపిణీ చేసిన ఇళ్ల స్థలాలు, ఖాళీగా ఉన్న స్థలాల వివరాలను 15 రోజుల్లోగా ఆర్డిఓల ద్వారా తమకు అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. ల్యాండ్ కన్వర్షన్‌కు సంబంధించి 820 కేసుల్లో సుమారు రూ.5.29కోట్లు బకాయి ఉందని, వారికి వెంటనే నోటీసులు ఇవ్వాలని, స్పందికపోతే ఆర్ ఆర్ యాక్ట్‌ను ప్రయోగించాలని సూచించారు. తాశిల్దార్, ఆర్డిఓ కార్యాలయాలకు వెంటనే సిసి కెమేరాలు ఏర్పాటు చేయాలని, వాచ్‌మెన్లను నియమించాలని ఆదేశించారు.

కౌలు రైతులకు గుర్తింపు కార్డుల జారీ ప్రక్రియ శతశాతం పూర్తి చేయాలని తాశిల్దార్లను కలెక్టర్ ఆదేశించారు. రేషన్ డీలర్లకు సంబంధించి, త్వరలో ప్రభుత్వం నుంచి ఆదేశాలు రానున్నాయని, వాటి ప్రకారం ఖాళీల భర్తీకి చర్యలు తీసుకోవాలని సూచించారు. నీటిపన్ను వసూలుకు సంబంధించి పూర్తి వివరాలను అందజేయాలన్నారు. లోక్ అథాలత్, వివిధ కోర్టుల్లో, వివిధ స్థాయిల్లో పెండింగ్ కేసుల వివరాలను పది రోజుల్లోగా తమకు అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. వివిధ శాఖల పరంగా ఉన్న కేసుల వివరాలను కూడా సేకరించాలని సూచించారు. ఎట్టి పరిస్థితిలోనూ కోర్టు ధిక్కరణ కేసులు వరకు వెళ్లకూడదని చెప్పారు. కోర్టునుంచి నోటీసులు వెలువడగానే, సంబంధిత అధికారులు స్పందించి, తగిన చర్యలను తీసుకోవాలని, ఈ విషయంలో జాప్యం చేయకూడదని స్పష్టం చేశారు. రెవెన్యూ అధికారులు ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా పనిచేయాలని, క్షేత్రస్థాయిలో పర్యటించాలని కలెక్టర్ అంబేద్కర్ సూచించారు. ఫ్రీహోల్డ్ పట్టాలు, 22-ఏ, వెబ్‌ల్యాండ్ మ్యుటేషన్స్, ల్యాండ్ కన్వర్షన్స్ తదితర రెవెన్యూ అంశాలపై జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్ సమీక్షించి, పలు ఆదేశాలను జారీ చేశారు.

సమావేశంలో డిఆర్ఓ ఎస్డి అనిత, కెఆర్ఆర్‌సి ఎస్‌డిసి సుమబాల, డిఎస్ఓ మధుసూదనరావు, సివిల్ సప్లయిస్ డిఎం మీనాకుమారి, ఆర్డిఓలు ఎంవి సూర్యకళ, ఎ.సాయిశ్రీ, బి.శాంతి, తాశిల్దార్లు పాల్గొన్నారు.

# దళితుల మీద దాడులు మీద హై కోర్టు విచారణ

## బీజేపీ ఎస్సీ మోర్చ రాష్ట్ర అధ్యక్షుడు గుడిసె దేవానంద్




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రాష్ట్రంలో జరిగే జాతీయ జెండా ఆవిష్కరణ, అమ్మ పేరుతో చెట్టు కార్యక్రమాలను పార్టీ శ్రేణులు విజయవంతం చేయాలి అని బీజేపీ ఎస్సీ మోర్చ రాష్ట్ర అధ్యక్షుడు గుడిసె దేవానంద్ పేర్కొన్నారు. ఆయన విశాఖ లా సన్స్ బే కాలనీ లో గల బీజేపీ కార్యాలయంలో బుధవారం జరిగిన బీజేపీ ఎస్సీ మోర్చా ఉత్తరాంధ్ర జోనల్ సమావేశంలో మాట్లాడారు. దేశ వ్యాప్తంగా ప్రతి ఇంటి మీద జాతీయ జెండా ఆవిష్కరణ లో భాగంగానే రాష్ట్రంలో 25 పార్లమెంట్, 175 అసెంబ్లీ స్థానాల్లో అమ్మ పేరుతో చెట్టు నాటే కార్యక్రమంలు నిర్వహిస్తాం అన్నారు. ప్రధాని మోడీ పథకాలు ప్రజల వద్దకు రాష్ట్రంలో గత వై సి పి ప్రభుత్వ పాలకులు కేంద్ర ప్రభుత్వ నిధులు మళ్లించి అభివృద్ధి వెనక్కి నెట్టేశారు. గతంలో విశాఖ లో డాక్టర్ సుధాకర్ ను దోషి గా చూపించి చంపిన ఘనత మాజీ సిఎం జగన్ దే అన్నారు. ఉద్యోగులకు ఒక హెచ్చరిక జారీ చేశారు.

గత ఐదేళ్లలో జాతీయ క్రైమ్ రిపోర్ట్ ప్రకారం రాష్ట్రంలో 750 మంది దళితుల మీద దాడులు జరిగితే చర్యలు లేవు అని మండి పడ్డారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి ఆధ్వర్యంలో గవర్నర్ కి ఎస్సీ కమిషన్ కు ఫిర్యాదు చేశాం అన్నారు. దీంతో కమిషన్ స్పందించి ఈ వ్యవహారం మీద ప్రభుత్వాన్ని నివేదిక కోరారు అని పేర్కొన్నారు. ఈ దాడులు మీద హైకోర్టు న్యాయ మూర్తి చేత విచారణ చేయాలి అని డిమాండ్ చేశారు. అప్పటి అధికారులు మీద చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్రంలో 21 ఎస్సీ కార్పొరేషన్ పథకాలు రద్దు చేయడం వల్ల దళితులు తీవ్రంగా నష్ట పోయారు.

రాష్ట్రంలో ఆగస్టు 15 నుంచి 20 వరకు చెట్టు నాటడం, ఇంటి మీద జాతీయ జెండా ఆవిష్కరణ చేస్తాం అని వివరించారు. మూడు నెలలుగా బస్తీ సంపార్క్ విజయ వంతం గా నిర్వహించాం. ప్రతి దళిత గడపకు వెళ్ళు కరపత్రాల ద్వారా పథకాలు మీద అవగాహన కల్పిస్తాం.

ఎస్సీ మోర్చా అఖిల భారత కార్యదర్శి ఎస్.కుమార్ మాట్లాడుతూ, ఎస్సీ మోర్చా పటిష్ఠం అయ్యేలా కార్యక్రమాలు నిర్వహించాలి అని పిలుపు ఇచ్చారు. ప్రధాని మోడీ పథకాలు ప్రజల వద్దకు తీసుకు వెళ్ళాలి అన్నారు. గత వైసిపి ప్రభుత్వం హయాంలో కేంద్ర నిధులు ఖర్చు చేయలేదు అని మండి పడ్డారు. కేంద్ర బడ్జెట్ లో సామాజిక న్యాయం కోసం పెద్ద పీట వేశారు. విద్యార్థుల్లో దేశ భక్తి పెంచే దిశగా అడుగులు వేస్తున్న ము అన్నారు.

ఎస్సీ మోర్చ విశాఖ జిల్లా అధ్యక్షుడు గని రెడ్డి రాకేష్ చంద్ర మాట్లాడుతూ, జాతీయ కార్యవర్గం పిలుపు మేరకు విశాఖ జిల్లా వ్యాప్తంగా ఈ రెండు కార్యక్రమాలు విజయ వంతం చేయాలి అని కోరారు.

బీజేపీ విశాఖ జిల్లా అధ్యక్షుడు మెదపాటి రవీంద్ర మాట్లాడుతూ, స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకుని ఇంటి మీద జాతీయ జెండా ఆవిష్కరణ, మొక్కలు నాటే కార్యక్రమాన్ని తలపెట్టిన పార్టీ నేతలను అభినందించారు. ప్రతి కార్య కర్త జెండా వద్ద ఫోటోలు దిగి సోషల్ మీడియా లో పోస్ట్ చేయాలి అని కోరారు.

పార్వతి పురం ఇంఛార్జి ఎస్ వి ఎస్ ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ, దేశ భక్తి పెంచే పార్టీ బీజేపీ అని స్పష్టం చేశారు.


ఈ కార్యక్రమంలో బీజేపీ ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్య దర్శిలు కోడూరి సంజీవ రావు, కణితి విజయ లక్ష్మి

రాష్ట్ర కార్య వర్గ సభ్యురాలు చార్లెస్ మాధవి లత, ఉపాధ్యక్షులు మౌళి, రాష్ట్ర కో కన్వీనర్ శివ, పార్వతి పురం ఇంఛార్జి కల్యాణి, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దామోదర్, అధిక సంఖ్యలో బీజేపీ ఎస్సీ మోర్చ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎంపీ సీఎం రమేష్ కు కృతజ్ఞతలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** వుడ్ క్లస్టర్ ఏర్పాటు చేసి కార్పెంటర్లకు మేలు చేస్తానని ఎంపీ సీఎం రమేష్ ప్రకటన హర్షనీయమని బిజెపి ఆర్టిజన్ సెల్ స్టేట్ కన్వీనర్ బంగారు బాబు పేర్కొన్నారు. వృత్తిదారుల తరపున ఎంపీకు కృతజ్ఞతలు ప్రకటించారు. బిజేపీ జిల్లా అధ్యక్షులు పరమేశ్వర రావు ఆధ్వర్యములో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఏ ప్రభుత్వం వచ్చిన చేతి వృత్తుదారులను పట్టించుకున్న పాపానా పోలేదన్నారు. ప్రస్తుతం ఎంపీ సీఎం రమేష్ కార్పెంటర్ లకు అనకాపల్లిలో వుడ్ క్లస్టర్ ఏర్పాటు చేస్తానని ప్రకటించడం గొప్ప విషయంగా చెప్పారు. జిల్లా కన్వీనర్ పవన్, కో కన్వీనర్లు బాబ్జి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.



VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839, 9160190123
Hyderabad (Sai Ganesh) : Cell : 9030841841, Kakinada (K.B. Ramarao): Cell: 9949413661, Parawada (satyanarayana): Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Bheemili (D.V.Chalapathi Rao) : Cell: 9849603258, Office (Raghunath) : 7013785256. Arilova (D.Venkatesh) : 73825 85777. Maddilapalem (G.Raamakrishna) : 99084 24231, Yelamanchili (P.S.N. Murthy) : 83095 38789 Anakapalli (M.Krishna Rao) : 63023 75539
Parvathipuram (S.S.Naidu) : 94900 27519 Chintapalli (Srinivas) : 94923 40861 Chodavaram (BVR Murthy) : 81431 22188

గమనిక : ఇక్కడ ఇవ్వబడిన పేర్లు కలిగిన వారిని మాత్రమే విశాఖ సమాచారమ్ దినపత్రికకు విలేఖరులుగా గుర్తించవలెను. ఇక్కడ పేరు లేకుండా ఎవరైనా విశాఖ సమాచారమ్ ప్రతినిధిగా చెబితే నమ్మవద్దు.